



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 15-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 240 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## హెల్త్ మంత్ర

- ఉగ్రవాదానికి మద్దతిస్తే బహిష్కరిస్తాం
- పాక్‌కు పరోక్ష హెచ్చరికలు
- షాంఘై సదస్సులో మోదీ



బిష్కెక్: ఉగ్రవాదానికి మద్దతిస్తూ ఉగ్రవాదులకు ఆర్థిక సహకారం అందించే దేశాలు జవాబుదారీగా ఉండాలని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దాయాది దేశం పాకిస్థాన్‌కు ఆ దేశ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎదుటే పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని, దాన్ని అరికట్టాలని మోదీ అన్నారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే దేశాలను బహిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఎస్‌సీవో దేశాలు పరస్పర సహకారం అందించుకోవాలని తరువాయి 2లో..

### హెల్త్ మంత్రాన్ని పాటిద్దాం..

ఈ సందర్భంగా ఎస్‌సీవో సభ్య దేశాలకు మోదీ హెల్త్ మంత్రాన్ని చెప్పారు. HEALTHలో ఒక్కో అక్షరానికి ఒక్కో అర్థం ఉందని వివరించారు.

**H** అంటే హెల్త్ అండ్ మెడికేర్ (ఆరోగ్య సహకారం),
**E** అంటే ఎకో (పర్యావరణ సహకారం),
**A** అంటే ఆల్టర్నేట్ కనెక్టివిటీ (సముద్రమార్గం ద్వారా ప్రత్నామ్నాయ అనుసంధానం),
**L** అంటే లిటరేచర్ (అక్షరాస్యతపై అవగాహన),
**T** అంటే టెర్రరిజం ఫ్రీ సొసైటీ (ఉగ్రవాదరహిత సమాజం),
**H** అంటే హ్యూమానిటీ (మానవత్వ సహకారం)

అని మోదీ చెప్పుకొచ్చారు. ఇలా ప్రపంచ దేశాలు పరస్పరం హెల్త్ సహకారం అందించుకోవాలని మోదీ పిలుపునిచ్చారు.

## చదువుల విప్లవం తీసుకొస్తా

- విద్యా వ్యవస్థలో సంపూర్ణమైన మార్పు రావాలి
- కొన్ని స్కూళ్ల ఫీజులు షాక్ కొడుతున్నాయి
- అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాలల దుస్థితి
- ప్రైవేటుకు దీటుగా వాటిని తీర్చిదిద్దుతా
- మీ పిల్లలకు మామగా అండగా ఉంటా
- అందరికీ ఆల్ ది బెస్ట్
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- ఘనంగా రాజన్న బడిబాట కార్యక్రమం



గుంటూరు: రాష్ట్రంలో చదువుల విప్లవం తీసుకొస్తామని, రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖల్ని మార్చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. గుంటూరు జిల్లా పెనుమాక జెడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రాజన్న బడిబాట సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. పాదయాత్రలో ప్రతి తల్లికి, చెల్లికి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సందర్భంగా ఇవాళ చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. మీ పిల్లలను బడికి పంపిస్తే చాలు.. వారికి మామగా అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు. పిల్లలను బడికి తరువాయి 2లో..



## పోలవరానికి సహకరించండి

- కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు సూచన
- ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

దిల్లీ: నవ్యాంధ్ర ప్రజల జీవనాడి ప్రాజెక్టు పోలవరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించాలని ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు సూచించారు. శుక్రవారం ఉదయం ఉపరాష్ట్రపతి నివాసానికి వచ్చిన కేంద్రమంత్రికి 1981-82లో ప్రారంభమైన పోలవరం ప్రాజెక్టు పూర్తి నేపథ్యాన్ని వివరించారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందించాలని వెంకయ్యనాయుడు ఈ సందర్భంగా కోరారు.

గోదావరి, పెన్నా నదులను కావేరితో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి.. ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ, తమిళనాడు ప్రాంతాల్లోని కరవు ప్రాంతాలకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని తెలిపారు. ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.3 వేల తరువాయి 2లో..

## కాళేశ్వరం ఓపెనింగ్‌కు రండి

**మహారాష్ట్రతో ఒప్పందంవల్లే ప్రాజెక్టు పూర్తి**

**మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌తో కేసీఆర్ భేటీ**



ముంబయి: తెలంగాణ సీఎం కేసీఆర్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆయనను ఆహ్వానించారు. ఈ తరువాయి 2లో..

## విభజన హామీలు త్వరహా పరిష్కరించండి

### హోదా వచ్చేవరకు కేంద్రాన్ని అడుగుతూనే ఉంటాం

### అమిత్ షాతో జగన్ భేటీ



దిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భేటీ ముగిసింది. ఈ భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఆవశ్యకత, విభజన చట్టంలోని అంశాలను ఆయనకు వివరించినట్టు తెలిపారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నందున వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరినట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఆవశ్యకతను తెలుపుతూ ఓ లేఖను అమిత్‌షాకు అందజేశామని వెల్లడించారు. శనివారం జరగబోయే నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలోనూ తరువాయి 2లో..

## అవినీతిరహితపాలన అందించాలి

**ఇంటింటికీ నవరత్నాలు చేర్చాలి .. ఉభయసభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్**

**సోమవారానికి వాయిదాపడిన సభ**



అమరావతి : నవరత్నాలను ప్రతీ ఇంటికి చేరుస్తామని గవర్నర్ నరసింహన్ స్పష్టం చేశారు. కొత్తగా కొలువుతీరిన రాష్ట్ర శాసనసభ సభ్యులతో పాటు శాసనమండలి సభ్యులను ఉద్ధేశించి శుక్రవారం ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం పరిపాలన లక్ష్యాలను, విధానాలను ప్రతిబింబించేలా ఆయన ప్రసంగం కొనసాగింది. రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. 2019 సాధారణ ఎన్నికల తర్వాత ఏర్పడిన కొత్త ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. నూతన ప్రభుత్వానికి తక్షణ సమస్యలపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. రాష్ట్ర విభజనానంతరం తలెత్తిన సవాళ్లు అసంగతమైన నిర్వహణకు పర్యవసానాలుగా ఉన్నాయని, మానవ, భౌతిక వనరుల దుర్వినియోగపర్చడం రాష్ట్రం యొక్క దుస్థితిని మరింత తీవ్రతరం చేసిందని అభిప్రాయ పడ్డారు. అవినీతి రహిత.. తరువాయి 2లో..



### తెరాస ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది

- జగన్‌ను చూసి కేసీఆర్ నేర్చుకోవాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్: నమ్మకంతో గెలిపిస్తే ప్రజలను అమ్మి ఎమ్మెల్యేలు పార్టీ మారుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. పశ్చిమ బెంగాల్‌లో మమత సర్కార్‌ను లేకుండా చేయాలని భాజపా చూస్తోందని మండిపడ్డారు. ఫిరాయింపులను ప్రోత్సహించనని, ఒకవేళ తరువాయి 2లో..

## 'దాడులను ఎదుర్కోవడమే టీడీపీ తక్షణ కర్తవ్యం'

విజయవాడ: సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి గల కారణాలపై తెదేపా అధినేత చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలోని ఏ1 కన్వెన్షన్‌లో పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో తెదేపా శ్రేణులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం కార్యకర్తల్లో ఏ ఒక్కరూ ఒంటరి కాదని నేతలకు ధైర్యం చెప్పారు. 37 ఏళ్ల తెదేపా చరిత్రలో ఐదుసార్లు గెలిచామని, నాలుగు సార్లు ఓడిపోయామని గుర్తు చేశారు. గెలిచినప్పుడు ఆనందం, ఓడినప్పుడు ఆవేదన సహజమని, అయినా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. భావితరాలకు పార్టీని అందించాల్సిన బాధ్యత తమపై ఉందని, రాజకీయపార్టీగా ప్రజల పట్ల ఒక బాధ్యత ఉందన్నారు. తమకు ఓట్లేసిన ప్రజలు, నమ్మిన కార్యకర్తలకు అండగా ఉండాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. దాడులను నివారించడం, దౌర్జన్యాలను ఎదుర్కోవడమే తక్షణ కర్తవ్యమన్నారు.

కార్యకర్తలు అనేకమంది పార్టీ కోసం బలిదానం తరువాయి 2లో..









# ఎన్నికల వ్యయ నివేదికలు 18 కల్లా అందజేయాలి

## - జాయింట్ కలెక్టర్ డా.జి.సృజన



విశాఖపట్నం : ఈ మద్యకాలంలో జరిగిన పార్లమెంట్, శాసన సభ ఎన్నికల్లో అభ్యర్థుల వారీగా వెచ్చించిన ఎన్నికల వ్యయ నివేదికలను ఈ నెల 18 కల్లా అందజేయాలని జాయింట్ కలెక్టర్ డా.జి.సృజన కోరారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులు, ఏజంట్లనతో ఆమె సమావేశమై ఎన్నికల వ్యయ నివేదికలు అందజేసే అంశం పై ఏజంట్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సమాదానం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఎన్నికల ఫలితాలు వెల్లడైన తేదీ నుండి 30 రోజుల్లోపు ఎన్నికల వ్యయ నివేదికలను అభ్యర్థులు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల్లో గెలిచిన లేక ఓడిన అభ్యర్థులు అందరూ ఈ ఎన్నికల వ్యయ నివేదికలను అందజేయాల్సి ఉందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఎన్నికల వ్యయ నివేదికలను అందజేయని పక్షంలో డిస్ క్వాలిఫై చేసే అవకాశం ఉందని, ఆదే విధంగా ఓడిని అభ్యర్థులు వ్యయ నివేదికలు అందజేయని పక్షంలో భవిష్యత్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అని ఆమె తెలిపారు.

జిల్లాలో జరిగిన పార్లమెంట్, శాసన సభ ఎన్నికల్లో మొత్తం 210 మంది అభ్యర్థులు పోటీ చేశారన్నారు, వారిలో 68 మంది అభ్యర్థులు ఇప్పటికే తమ ఎన్నికల వ్యయ నివేదికలను తమకు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన అభ్యర్థులు ఇంకా అందజేయాల్సి ఉందన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు ఈ నెల 17 న జిల్లాకు వస్తున్నారన్నారని, వారికి ఈ నివేదికలు అందజేయాల్సి ఉందన్నారు. ఎన్నికల వ్యయ మేన్యువల్లో నిర్దేశించిన విధంగా నిర్ణీత ప్రొఫార్మాల్లో అంశాల వారీగా ఎన్నికల వ్యయ నివేదికలను అందజేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ ఎన్నికల వ్యయ నివేదకదికలపై అభ్యర్థుల ప్రతినిధులు సంతకం చేసినా పరవాలేదని, అయితే అఫడవిట్ పై అభ్యర్థులు మాత్రమే సంతకం చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ నెల 18 కల్లా ఎన్నికల వ్యయ నివేదికలను అందజేస్తే 22 కల్లా తుది వ్యయ నివేదికలను ఖరారుచేస్తామని ఆమె తెలిపారు. ఎన్నికల వ్యయ నివేదికలపై ఈ నెల 18 వ తేదీన మరో సారి అభ్యర్థులు, ఏజంట్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్ర ఎం.సి. అండ్ ఎం.సి.కి అపీల్ చేసుకోవచ్చు... పలు పార్టీల ప్రతినిధులు అడిగిన వాటికి ఆమె సమాదానం చెపుతూ పలు దిన పత్రికలు, ఎఫ్.ఎం.రేడియోలు, శాటిలైట్, లోకల్ కేబుల్ నెట్ వర్కులతో పాటు సోషల్ మీడియాల్లో వచ్చిన ఎన్నికల వార్తలకు సంబంధించి జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కమ్యునికేట్ చేసిన వార్తాంశాలపై ఆర్ .ఓ.లు అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో అభ్యర్థులకు, ఏజంట్లకు ఏమన్నా అనుమానాలు, సందేహాలు ఉంటే రాష్ట్ర ఎం.సి. అండ్ ఎం.సి.కి అపీల్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నప్పటినుండి పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో వచ్చే వార్తలను జిల్లాఎం.సి. అండ్ ఎం.సి. పరిశీలిస్తుందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే జిల్లా ఎం.సి. అండ్ ఎం.సి. కమిటీని జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాద్యమాల్లో వార్తల ప్రసారానికై జిల్లా ఎం.సి. అండ్ ఎం.సి. నుండి ముందస్తు అనుమతి తప్పక తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆరోజే పత్రికా ముఖంగా అన్ని పార్టీల అభ్యర్థులకు, ప్రతినిధులు అందరికీ తెలియజేశారన్నారు. అభ్యర్థులు నామినేషన్ వే సేంతవరకు పార్టీ పరంగా ఆ వార్తలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు నామినేషన్ వేసిన తదుపతి వారి ఖాతాకు జమచేయడం జరుగుతుందని ఆమె స్పష్టంచేశారు. ఓటర్లను ప్రభావింతంచేస్తూ కొంత మంది అభ్యర్థులకు అనుకూలంగా ప్రచురించే వార్తలను పెయిడ్ న్యూస్గా పరిగణించడం జరుగుందని, ఇటు వంటి వార్తలు వ్రాయడం ఎన్నికల నియమావళికి విరుద్ధం అని ఆమె అన్నారు. తొలి ఆరోజే పత్రికా తీసుకోవాల్సి ఉంటూ ఎం.సి. అంకు ప్రింట్ అండ్ జాయింట్ కలెక్టర్-2 ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.గున్నయ్య, జిల్లా ఆడిట్ అధికారి తదితరులతో పాటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులు, ఏజంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



### బాధితులను పరామర్శించిన
## అధికారులు, వైకాపా నాయకులు

భీమునిపట్నం : తగరపువలస మార్కెట్ అగ్నిప్రమాదం లో సుమారు 100 షాపుల కాలి భూడిదయిన సందర్భంగా తగరపువలస సంతలో జరిగిన రాత్రి 12.గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటన కు మంత్రి వర్యులు అవంతి శ్రీనివాస్ స్పందించి కలెక్టర్ కి ఫోన్ చేసి సంత లో జరిగిన ప్రమాదం జరిగిన భాధితులను ఆదుకోవాలని చెప్పారు. వెంటనే ఆర్ డి ఓ .తేజ్ భరత్, తహసిల్దార్ కల్యాణ్ చక్రవర్తి, జోనల్ కమిషనర్ గోవింద రావులు సంతకు వచ్చి పరిశీలించారు. వీరితో పాటు వైసీపీ నాయకులు చంద్రరావు, కరుణాకర్ రెడ్డి, జగ్గుపల్లి ప్రసాద్, జీరు వెంకటరెడ్డి, ఉప్పాడ నాగేశ్వరరావు,అల్లిపల్లి నరిసింగరావు, బిసి సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు (నితిన్), పందిరి విజయ్, తమ్మిన రాము, రామిరెడ్డి, వెంకటరావు,సంత ప్రెసిడెంట్ కొయ్యి రాంబాబు, సెక్రటరీ చేట్ల కొత్తయ్య రెడ్డి,చిల్ల అప్పల సూరి రెడ్డి, తదితర అగ్నిప్రమాదం భాదితులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు యువజన వ్యవహారాల శాఖా మంత్రి అవంతి శ్రీనివాస రావు ఆదేశాలు మేరకు జిల్లా ఆర్.డి.ఒ, వై.యస్.ఆర్.సి.పి నాయకులు బాధితులను పరామర్శించారు. బాధితులకు తగు న్యాయం చేయనున్నట్లు మంత్రిని కోరనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



నాతవరం : రాజన్న బడిబాట కార్యక్రమంలో భాగంగా ములగపూడి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఒకటో తరగతిలో చేరిన పిల్లలకు ఎంపిటిసి సత్యవతి, హెచ్ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయుడు కాశపు నానాజీ, అంగన్వాడీ టీచర్లు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పిల్లలకు పాఠ్య పుస్తకాలు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం విజయ్కుమార్ మాట్లాడుతూ ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు విద్యార్థులకు కల్పించనున్నారన్నారు.

కావున ప్రభుత్వ పాఠ శాలల్లో చేర్పించడానికి తల్లిదండ్రులు ముం దుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు,పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బూట్లు పంపిణీ



గొలుగొండ : మండలంలో పలు పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థుల కోసం అందజేసిన పాఠ్య పుస్తకాలను బూట్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాప్రతినిధులు విద్యార్థులకు అందజేశారు. మండలంలో కొత్తయల్లవరం పాఠశాలలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఎంపిటిసి వరహాల మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంతు సన్యాసి రావు, గ్రామ పెద్దలు కొల్లు రాంబాబు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, బూట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



భీమునిపట్నం : స్థానిక తోటవీధి కళ్యాణ మండపం లో ఎస్ ఓ ఎస్ కుటుంబ బలోపేత కోసం శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరంను ఎన్ఆర్ఐ హస్పటల్ సిబ్బంది డాక్టర్ ఆదిత్య సంతోష్ డాక్టర్ దేవిక, అనూష లు సుమారు మూడు వందల మంది పిల్లలకు పెద్దలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్ ఓ ఎస్ ద్వారా ఉచిత మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ సిబ్బంది కె. దుర్గరాజు, మార్కెటింగ్ మేనేజర్ పి.వేణు, పి.ఆర్.ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలే మానవాళికి ప్రాణాధారం

### నాగయ్యపేటలో చిన్నారులు మొక్కలు నాటారు



దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట ఎంపీయూపీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు రాజన్న బడిబాట మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చిన్నారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అమ్మఒడి కార్యక్రమంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొట్టాణ రాంబాబు మాస్టర్ తదితర ఉపాధ్యాయుల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అప్పన్న సన్నిధిలో స్వాతి నక్షత్ర హోమం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రం స్వాతినక్షత్రం పురష్కరించుకొని స్వామి వారి స్వాతి నక్షత్రహోమం గణంగా నిర్వహించారు .ముందుగా స్వామివారి చక్ర పెరుమాళ్ళను కళ్యాణమండపం లో వేంచేయింప చేసి స్వామివారికి ప్రత్యేకహోమములు ప్రత్యేకపూజలు వైదికులు రుత్వికులు అర్చకస్వాములు జరిపారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తజనం పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు.

మొదటి పేజీ తరువాయి

## హెల్త్‌మంత్ర

కోరారు. ఉగ్రవాద రహిత సమాజం కోసం భారత్ కట్టుబడి ఉందన్నారు. ఎస్‌సీవోలో భారత్ రెండేళ్లుగా శాశ్వత సభ్యదేశంగా ఉందని, ఈ రెండేళ్లలో ఎస్‌సీవో చేపట్టే అన్ని కార్యక్రమాలకు సానుకూల సహకారం అందించామని మోదీ తెలిపారు. అంతర్జాతీయ వేదికపై ఎస్‌సీవో విశ్వసనీయతను పెంచేందుకు మున్ముందు మరింత సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీలంకలో ఉగ్రదాడిని గురించి కూడా మోదీ ప్రస్తావించారు. అక్షరాస్యత, సంస్కృతి సంప్రదాయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంచుతాయి. యువతలో తీవ్రవాద భావజాల వ్యాప్తిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని మోదీ అన్నారు.

## చదువుల విప్లవం తీసుకొస్తా

పంపించిన తల్లులకు అమ్మ ఒడి పథకం కింద ప్రతి ఏటా రూ.15 వేలు అందజేస్తామని సీఎం జగన్ ప్రకటన చేశారు.

చదవండి.. చదివించండి.. పిల్లలు ఉన్నత విద్యావంతులు కావాలి
రాజన్న బడిబాటలో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. నాకు చాలా సంతోషంగా ఉంది. కారణం ఏమిటంటే నా మనసుకు అన్నింటికన్నా నచ్చిన కార్యక్రమం చేస్తున్నాను కాబట్టి. నా కోరిక ఒక్కటే. పిల్లలు బడికి వెళ్లాలి. బడుల నుంచి కాలేజీలకు వెళ్లాలి. కాలేజీ నుంచి వాళ్లు డాక్టర్లు, ఇంజినీర్లు కావాలి. ఉన్నత విద్యావంతులు కావాలి. అయితే ఆ చదువుల కోసం ఏ తల్లి, తండ్రి కూడా అప్పులపాలు కాకూడదనే నా ఆశ. నా పాదయాత్ర సందర్భంగా పేదల కష్టాలను చూశాను. వారు పడుతున్న బాధలు విన్నా. బిడ్డలను చదివించాలన్న ఆరాటం ఉన్నా... చదవించలేని పరిస్థితిలో ఉన్న తల్లిదండ్రులను చూశాను. పిల్లలను ఇంజినీరింగ్ చదవించాలని, ఆ చదువుల కోసం ఖర్చులు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి చూశాం. నీళ్లు ఉండదు. ఫ్యాన్ లేదు. కాంపౌండు వాల్ ఉండదు. ఇక పిల్లలను చదివించాలంటే ఏ తల్లైనా భయపడాల్సిందే. ప్రైవేట్ రంగంలో స్కూళ్లలో ఫీజులు షాక్ కొడుతున్నాయి. నారాయణ, శ్రీ చైతన్య వంటి స్కూళ్లలో ఫీజులు విపరీతంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి అన్యాయమైన పరిస్థితి ఉన్నప్పుడు మన పిల్లలను చదివించాలంటే తల్లిదండ్రులు కష్టపడుతున్నారు. ఇవన్నీ కూడా మార్చేస్తానని మాటిస్తున్నాను. ఇవాళ ప్రతి స్కూల్‌ను కూడా ఫొటో తీయండి. రాష్ట్రంలో 40 వేల స్కూళ్లు ఉన్నాయి. చదువుల విప్లవాన్ని తీసుకువచ్చి, మంచి స్కూళ్లుగా తీర్చిదిద్దుతాం. ఏ తల్లి కూడా అవస్థలు పడకుండా చేస్తాం. ప్రతి తల్లికి అన్నగా తోడుంటాను. మీ పిల్లలను బడికి పంపించండి. నేనున్నాను.. ఆ పిల్లలకు మామగా ఉంటాను. ఈ స్కూళ్ల పరిస్థితి మారాలి. కాబట్టి ప్రతి పిల్లాడికి స్కూళ్ల బాట పట్టమని అందరికి ఆల్ ది బెస్ట్ చెబుతూ ముగిస్తున్నాను అని అన్నారు.

## పోలవరానికి సహకరించండి

కోట్లు విడుదల చేయాలని కేంద్రాన్ని కోరిన నేపథ్యంలో ఆ మొత్తాన్ని నాబార్డు ద్వారా విడుదల చేయించేందుకు అవసరమైన చొరవ తీసుకోవాలన్నారు. నిధుల్లేక పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కాకూడదన్నదే తన ఆకాంక్ష అన్నారు. ప్రాజెక్టు విస్తరణ విషయంలో అడ్డంకుల్ని తొలగించేందుకు పర్యావరణ మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని వెంకయ్యనాయుడు సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన గజేంద్ర షెకావత్ ఆర్థిక మంత్రిత్వ శాఖతో చర్చించి, సత్వరం సానుకూల చర్యలు చేపడతామని ఉపరాష్ట్రపతికి తెలిపారు.

## అవినీతిరహితపాలన అందించాలి

పారదర్శకతతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా గవర్నర్ ప్రసంగం ద్వారా స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను, లక్ష్యాలను గవర్నర్ తన ప్రసంగం ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో అసెంబ్లీ సమావేశాలు జూన్ 12న ప్రారంభమైన విషయం తెలిసిందే. ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగనుండగా.. తొలి రోజు శాసనసభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించగా.. రెండో రోజు స్పీకర్ ఎన్నిక నిర్వహించారు. మూడో రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం సమావేశాలు సోమవారానికి వాయిదా పడ్డాయి. శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంతో పాటు శాసనమండలి ఛైర్మన్ షరీఫ్ ఆహమ్మద్ మహమ్మద్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

*గవర్నర్ ప్రసంగం హైలైట్స్..*

కొత్త ప్రభుత్వానికి నా అభినందనలు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం పనిచేయాలి. కొత్త ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందించాలి. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తాం. టెండర్లపై జ్యూడీషియల్ కమిషన్ వేస్తాం.. అవసరమైతే రివర్స్ టెండరింగ్ విధానం తెస్తాం. ప్రజా సేవకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. టెండర్ల ప్రక్రియలో జరిగిన లోపాలను సరిదిద్దుతాం. విభజన హామీలను నెరవేర్చడం మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తాం. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేస్తాం. గ్రామ వాలంటీర్లను ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తాం. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమిస్తాం. నవరత్నాలే మా ప్రభుత్వ ప్రాధాన్యత. నవరత్నాలను ప్రతి ఇంటికీ చేరుస్తాం. రైతుల సంక్షేమమే మా లక్ష్యం. రైతు భరోసా కింద రూ.12,500 అందజేస్తాం. అక్టోబర్ నుంచి రైతు భరోసా అమలు. రైతులకు వడ్డీ లేని రుణాలు, ఉచితంగా బోర్లు వేయిస్తాం. వైఎస్సార్ బీమా కింద రూ.7 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తాం. ప్రతి నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. సహకార రంగాన్ని, పాడి పరిశ్రమ రంగాలను బలోపేతం చేస్తాం. జలయజ్ఞం ప్రాజెక్టులన్నీ కాలపరిమితిలో పూర్తి చేస్తాం. కిడ్నీ, తలసేమియ రోగులకు రూ. 10 వేల పెన్షన్ అందజేస్తాం. మద్యపానాన్ని దశలవారిగా నిషేధిస్తాం. అమ్మఒడి కింద ప్రతి ఏటా రూ.15 వేలు అందిస్తాం. నామినేటెడ్ పనులను బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు కేటాయిస్తాం. కాపుల అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయిస్తాం. ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, జర్నలిస్టుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. పెన్షనర్ల వయస్సును 65 నుంచి 60 కుదిస్తున్నాం. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు కేటాయిస్తాం. ప్రత్యేకహోదా కోసం మా పోరాటం కొనసాగిస్తాం. సీపీఎస్ రద్దు కోసం కమిటీ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ ఉద్యోగులకు 27 శాతం ఐఆర్ అందజేస్తాం. సాంకేతిక, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి పేద విద్యార్థి మొత్తం ఫీజును మేమే భరిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అదనంగా విద్యార్థి బోర్డింగ్ వసతి కోసం ఏడాదికి రూ. 20 వేలు సమకూరుస్తాం. వైఎస్సార్ చేయుత ద్వారా 45 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు నాలుగేళ్లలో రూ.75 వేలు అందిస్తాం. గిరిజన సంక్షేమశాఖలో సామాజిక ఆరోగ్య కార్యకర్తల జీతాలను రూ.400 నుంచి రూ.4 వేలకు పెంచాం. అంగన్‌వాడి, హోంగార్డుల జీతాలను పెంచుతాం. సుపరిపాలన అందించడానికి యాత్ర ఇప్పుడే మొదలైందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## విభజన హామీలు త్వరహో పరిష్కరించండి

ప్రత్యేక హోదా అంశాన్ని లేవనెత్తుతానని సీఎం స్పష్టంచేశారు. దేవుడి దయతో హోదా వచ్చేవరకు కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని స్పష్టంచేశారు. విభజన హామీలు త్వరగా పరిష్కరించాలని కోరినట్టు చెప్పారు. వైకాపాకు లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపాదన ఏమీ రాలేదని, అలాంటి అసత్య వార్తలను ప్రచారం చేయొద్దని జగన్ విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం జరగనున్న వైకాపా పార్లమెటరీ పార్టీ భేటీలో పాల్గొననున్నారు. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు. శనివారం మధ్యాహ్నం జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో జగన్ పాల్గొంటారు. నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో ప్రత్యేక హోదా అంశంపై వివరించేందుకు ఇప్పటికే నివేదిక సిద్ధం చేయించారు.

### తెరాస ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది

ఎవరైనా తమ పార్టీలోకి వస్తే పదవులకు రాజీనామా చేసి రావాలన్న ఏపీ సీఎం జగన్‌ను చూసి తెలంగాణ సీఎం కేసీఆర్ విలువలు నేర్చుకోవాలని నారాయణ సూచించారు. ఏపీలో చంద్రబాబుకు పట్టిన గతే తెలంగాణలో కేసీఆర్‌కు పడుతుందని వ్యాఖ్యానించారు. ఎంఐఎం ప్రతిపక్షం అయితే ప్రజలకు ఒరిగేదేం లేదని నారాయణ అభిప్రాయపడ్డారు. తెరాస ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందంటూ సీపీఐ నేతలు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఫిరాయింపుల్ని నిరసిస్తూ సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ ఎంపీ అజీజ్ పాషా తదితరులు నిరసనకు దిగారు. ఏఐటీయూసీ కార్యాలయం నుంచి నిరసన ప్రదర్శన చేపట్టారు. ర్యాలీగా వెళ్తున్న సీపీఐ నేతలను పోలీసులు అరెస్టు చేసి గోపాలపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## కాళేశ్వరం ఓపెనింగ్‌కు రండి

నెల 21న ఉదయం 10.30గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం కీలకం కావడంతో ఆ రాష్ట్ర సీఎంను ముఖ్యఅతిథిగా ఆహ్వానించాలని కేసీఆర్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ముంబయికి చేరుకున్న తెలంగాణ సీఎం.. తొలుత రాజ్‌భవన్ మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావుతో భేటీ అయ్యారు. అనంతరం సీఎం ఫడణవీస్‌తో సమావేశమై కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని స్వయంగా ఆహ్వానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మహారాష్ట్ర సహకారం ఎంతో ఉందంటూ ఆయనను శాలువాతో సన్మానించారు. మహారాష్ట్రతో కుదుర్చుకున్న ఒప్పందం వల్లే కాళేశ్వరం త్వరితగతిన పూర్తయిందని కేసీఆర్ అన్నారు.

## 'దాడులను ఎదుర్కోవడమే టీడీపీ తక్షణ కర్తవ్యం'

చేశారని, కానీ వారి కుటుంబాలు పార్టీనే అంటిపెట్టుకుని ఉండటం పార్టీ పట్ల కార్యకర్తల్లో ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పార్టీ నేతలతో ముఖాముఖి మాట్లాడిన చంద్రబాబు.. ఓటమిపై సమీక్ష చేసుకోవాలని సూచించారు. గతంలో ఓడిన సమయంలో కారణాలు తెలిసేవని, ఈ సారి ఎన్నికల్లో ఓటమికి కారణాలు కూడా తెలియలేదని వ్యాఖ్యానించారు.

# రక్తదానం చేయండి

## - పలువురి ప్రాణాలు కాపాడండి - సిఐటియు




విశాఖ సిటీ : కార్మికులు, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరికొందరి ప్రాణాలు కాపాడాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నరసింగరావు కోరారు.

ప్రపంచ రక్తదాన దినం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం జగదాంబ సిఐటియు ఆఫీస్ వద్ద జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.

ఉత్తరాంధ్ర జిల్లాలలో ముఖ్యంగా పారిశ్రామిక నగరమైన విశాఖలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు పెద్దసంఖ్యలో నెలకొనిఉన్నాయని, రక్త కొరత పెద్దఎత్తున ఉన్నదన్నారు. దీని వలన ప్రమాదాలకు గురయినవారు, రోగులు అనేక మంది మృత్యవాతపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తనవంతు భాద్యతగా రక్తదాన శిభిరాలు నిర్వహిస్తోందని, ఈ సంవత్సరం మే డేతో ప్రారంభమైన రక్తదాన శిభిరాలలో ఇంత వరకు సుమారుగా వెయ్యి యూనిట్లు రక్తదానం చేసామని వివరించారు. వీరికి సిఐటియు రాష్ట్ర కమిటీ మరియు విశాఖ నగర కమిటీల తరపున అభినందనలు తెలియజేసారు.

స్టీల్ సిఐటియుకు గవర్నర్ అవార్డు. :

బ్లడ్ ఫర్ మైన్స్ పేరుతో విశాఖ స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 677మంది స్టీల్ ఉద్యోగులు రక్తదానం చేసారు. దీనికి గుర్తింపుగా ఆంధ్రరాష్ట్ర గవర్నర్ అవార్డుకు స్టీల్ సిఐటియు యూనియన్ ఎంపికయ్యింది. హైదారాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ చేతుల మీదుగా ఈ అవార్డును సిఐటియు స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ అదనపు కార్యదర్శి బి.అప్పారావు అందుకోనున్నారు. ప్రతి పరిశ్రమ నుండి ముందుకు రావాలి స్టీల్‌ప్లాంట్ స్వంతగనుల కోసం రక్తదానం చేయాలనే సిఐటియు పిలుపు కార్మికులను విశేషంగా ఆకట్టుకుంది. మేము చేసిన రక్తదానం వలన పలువురు ప్రాణాలను కాపాడుతున్నామనే ఆత్మ సంతృప్తి కార్మికులను కంటిన్యూగా రక్తదానం చేయడానికి దోహదపడుతున్నది. విశాఖలోని మిగతా పరిశ్రమల ఉద్యోగులు కూడా రక్తదాన శిభిరాలు నిర్వహించి పలువురికి ప్రాణదానం చేయాలని, ప్రజలు కూడా ఈ శిభిరాలలో పాల్గొనాలని నర్సింగరావు కోరారు. ప్రెస్‌మీట్‌లో సిఐటియు నగర అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గునాయుడులు పాల్గొన్నారు.

## అలుముకున్న దట్టమైన పొగలు

### -ఆందోళనలో పారిశ్రామిక ప్రాంత వాసులు

సింథియా: పారిశ్రామిక ప్రాంతంలోని జైఆంధ్రకాలనీ, సింథియా, మల్కాపురం తదితర ప్రాంతాలలో శుక్రవారం దట్టమైన పొగలు అలుముకున్నాయి. ప్రధాన రహదారంతా పొగతో నిండి పోవడంతో వాహనదారులు ఇబ్బందులకు లోనైయ్యారు. ఒక మండుటెండ మరోపక్క దట్టమైన పొగతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో పారిశ్రామిక ప్రాంత వాసులు ఆందోళనకు గురైయ్యారు. పరిసరప్రాంతాలు చీకటి మయం కావడంతో ఏమి కనిపించన పరిస్థితి నెలకొంది. ఏమి జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. దీనిపై మల్కాపురం సి.ఐ. బాస్కర రావును వివరణ కోరగ ప్రజలు ఎటువంటి ఆందోళన చెంద వలసిన అవసరం లేదని అన్నారు. హెచ్‌పిసియల్, కోరమండల్ సంస్థల నుంచి ఎటువంటి అవాంతరాలు జరగలేదని అన్నారు. తమకు అందిన సమాచారం మేరకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో విద్యుత్తుకి సంబంధించి అంతరాయం వలన దట్టమైన పొగ వ్యాపించి ఉంటుందని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ఓని ఒక విభాగంలో ఎగ్జాస్ట్ ప్యాన్ 15 నిమిషాలు పాటు పనిచేయని కారణంగా పొగగొట్టం ద్వారా వెళ్ళవలసిన వాయువు బయటికి వచ్చినట్లు తెలుస్తుందని తెలిపారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 286329, 6371 ఫ్యాక్స్: 0891 2511140)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఎంఎస్ఐటి/0643/ఆర్‌సి/టిఎఎసిఎస్/టిఇ/03/19-20**

1. నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వద్ద అనుబంధ ఉపకరణముల సహా బయోమెట్రిక్ టెర్మినళ్ళ యొక్క రేటు కాంట్రాక్టు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 75,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. __ప్రి-బిడ్డు సమావేశం:__ ఎమ్‌డిఎస్ విభాగము వద్ద **21 జూన్ 19 1030 గం.లకు** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎంఐటి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 12 జూలై 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0066/1920** **డిజిఎమ్ (ఎంస్)**

**భారత ప్రభుత్వం**
**జౌళి మంత్రిత్వ శాఖ**
**జాతీయ హస్తకళలు మరియు చేనేత మ్యూజియం**

__హస్తకళల ప్రదర్శన కార్యక్రమముకై ఆహ్వానం__

1. క్రాఫ్టు మ్యూజియం(జాతీయ హస్తకళలు మరియు చేనేత మ్యూజియం) కళాకారులు (చేనేతకారులు, శిల్పకళాకారులు, జానపద పాటలు) నృత్యాలు) సంగీత కళాకారులు) తమ నైపుణ్యాలను క్రాఫ్ట్ మ్యూజియం, న్యూఢిల్లీ వద్ద ప్రదర్శించేందుకు భారతదేశ నలుమూలాల నుంచి వచ్చి సంవత్సరము పొడవున జరిగే నెలవారీ హస్తకళల ప్రదర్శన కార్యక్రమమును నిర్వహిస్తూ అందులో పాల్గొనేందుకు ఆహ్వానము పలుకుతుంది.

2. కార్యక్రమంలో పాల్గొనేందుకు హస్తకళాకారుల నుంచి సాదా కాగితంపై కళాకారుని గుర్తింపు కార్డుతో గతంలో పాల్గొన్న వివిధ కళా విభాగము ప్రదర్శనల వివరములతో దరఖాస్తులు కోరుచున్నాయి. కార్యక్రమపు నిబంధనలు క్రింది విధంగా కలవు.

(1) కళాకారుడు 0/0 డెవలప్‌మెంట్ కమీషనరు(హస్తకళలు)/చేనేతలు) నుంచి పొందిన గుర్తింపు కార్డు కల్గి ఉండవలెను.

(2) ఎంపికైన కళాకారులు/చేనేతకారులు నిర్దేశిత పారితోషికం, ప్రయాణ భత్యము, ప్రాంతీయ రవాణా మరియు రవాణా ఖర్చులు చెల్లించబడును.
(3) ఉచితంగా డార్మిటరీ వసతి కల్పించబడును.
(4) ప్రతి కార్యక్రమం ఒక క్యాలెండర్ నెల కొరకు నిర్దేశించబడియుండును.
(5) గతంలో పాల్గొన్నదారు చివరిసారి పాల్గొన్న చివరి తేది నుంచి 3 సంవత్సరముల వరకు అర్హులుకారు
3. దరఖాస్తులు పోస్టు/ఇమెయిల్ ద్వారా క్రింది చిరునామాకు పంపగలరు.

డిప్యూటి డైరక్టరు
జాతీయ హస్తకళలు మరియు
చేనేత కళల మ్యూజియం (క్రాఫ్టు మ్యూజియం)
ప్రగతి మైదాన్, భైరాన్ రోడ్డు
న్యూఢిల్లీ - 110001
ఫ్యాక్స్: 011-23371515

సంప్రదించాల్సిన నెంబర్లు
డిప్యూటి డైరక్టరు: 011-23370265
craftsmuseumindia@gmail.com
సీనియర్ డైరక్టర్: 0112337641
ఇమెయిల్ ఐడి: sohanjha1989@gmail.com

4. కళాకారులు తప్పక పాల్గొనేందుకు ఎటువంటి గడువు తేది నిర్దేశించలేదు. **davp 41103/11/0001/1920**

## వంతువానిపాలెంలో మెడికల్ క్యాంప్

దేవరాపల్లి:- మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు వంతు వానిపాలెం లో శుక్రవారం వైద్యాధికారిణి ఎస్. లలిత ,వైద్య బృందం మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో సుమారు35 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులను సమావేశపరిచి సీజనల్ వ్యాధులపై వారికి అవగాహన కలుగజేస్తారు.ఈ కార్యక్రమంలో హెచ్ వి కె .రత్నం , హెల్త్ సూపర్ వైజర్ ఎం. రామలక్ష్మి ,సి హెచ్ ఓ ఎస్.రామారావు, హెల్త్ అసిస్టెంట్స్ సిహెచ్. కృష్ణ , జిబి శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అన్ని దానాలలో రక్తదానం మిన్న



విశాఖ సిటీ: అన్ని దానాల కన్నా నా ఎందరో ప్రాణాలను కాపాడుటకు అవసరమైన రక్తదానం ఎంతో మిన్న అని ఆంధ్ర యూనివర్సిటీ విసి జి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విసి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆరోగ్యవంతంగా తయారవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ కాశీ విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తమ సంస్థ తరపున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విశాఖ ఎంపీను కూడా ఆహ్వానించారన్నారు. సుమారు 100 యూనిట్లు పైగా రక్తాన్ని రోటరీ బ్లడ్ బ్యాంక్ వారికి అందించనున్నట్లు పేర్కొన్నారు. తమ సంస్థ తరుపున ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, కుమార్ రాజా, రవి రాజు, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మోసగించిన వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

డాబాగార్డెన్స్ : బంగారం వెండి నగల వ్యాపారుల సంక్షేమ సంఘం సుమారు వంద సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని ఈ బంగారు షాపులు యొక్క మనుగడను 2009 నుంచి 2017 వరకు కొందరు సంఘం పేరుపై కొంత ధనాన్ని వసూలు చేసి ఆ సొమ్మును దుర్వినియోగం చేసి బంగారం వెండి నగల వ్యాపారుల సంక్షేమ సంఘం కు నష్టం చేశారని ని కాబట్టి అధికారులు స్పందించి ఈ మోసగాళ్ళు పై తగు చర్యలు తీసుకోవాలని సంఘం అధ్యక్షుడు మారోజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం వన్ టౌన్ లోని ది విశాఖపట్నం గోల్డ్ అండ్ సిల్వర్ జ్యువలరీ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కనక విజయవాడ రెసిడెన్సి జీవీఎంసీ పర్మిషన్ లేని 5 వ ఫ్లోర్ అమ్మడానికి ప్రయత్నించారన్నారు.

2013లో 25 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేశారని జివిఎంసి కు ఈ విషయమై పర్మిషన్ ఉందా అని కోరగా ఆ బిల్డింగ్ కు ఎటువంటి పర్మిషన్ లేదని తేలిందన్నారు. ఈ విషయాలపై తమను మోసం చేసిన ఉమామహేశ్వరరావు, సత్య భవాని, తదితరులను నిలదీయగా 15 శాతం వడ్డీతో తమ సొమ్ము తమకు ఇచ్చేస్తానని నమ్మబలికారన్నారు. కానీ ఇంతవరకు ఆ సొమ్మును ఇవ్వలేదని వారు తెలిపారు. 47 లక్షల 50 వేల రూపాయల చేతి వాటం జరిగినట్లుగా తాము గుర్తించామని ఈ విషయంపై పోలీసు వారు సంబంధిత అధికారులు స్పందించి తమ సంఘానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నా భూమిని నాకు అప్పగిస్తే కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇస్తా



డాబాగార్డెన్స్ : చీపురుపల్లి లో సుమారు 6600, 1489 ఎకరాలు పైబడి ఉన్న భూమి తనకు కు వారసత్వంగా వచ్చిందని కానీ ప్రస్తుతం తనకు చెందిన భూమి చాలావరకు కబ్జాదారుల కోరల్లో ఉందని తన భూమిని తనకు అప్పగిస్తే ఆ భూమిలో కొంత భాగాన్ని సమాజంలోని ఉన్న వివిధ వర్గాల వారికి, ప్రభుత్వానికి సమాజ సేవకై ఇస్తానంటూ కావేరి లక్ష్మీబాయి పేర్కొన్నారు. శుక్రవారం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన పూర్వీకుల నుంచి తనకు సంక్రమించిన చీపురుపల్లి ఎస్టేట్, కప్పరాడ, కంచరపాలెం తదితర ప్రాంతాల్లో తమ భూమి ఉందని కానీ ప్రస్తుతం అన్యాక్రాంతమై ఉందన్నారు. తన భూమిని ప్రభుత్వం తనకు అప్పగిస్తే విశాఖ జిల్లా యూత్ వెల్ఫేర్, విశాఖ జిల్లా మహిళా వితంతువుల వెల్ఫేర్, విశాఖ జిల్లా వ ృద్ధాశ్రమం, జర్నలిస్టులు, విశాఖ జిల్లా హిజ్రాలకు, విశాఖ జిల్లా వాసుల అనాధాశ్రమం, గోవుల సంరక్షణ, జంతు సంరక్షణ, ఎన్జీవోస్, హ్యూమన్ రైట్స్, పోలీస్, లాయర్స్ తదితర విభాగాల వారికి కొంత భూమిని అప్పగిస్తానని ఆమె చెప్పుకొచ్చారు. ఇంత వరకూ వరకు ఎందరో అధికారులను, ముఖ్యమంత్రిలను కలిసినా న్యాయం జరగలేదని ఆమె తెలిపారు. ఈ అంశాలపై ప్రస్తుత ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ద ృష్టి సారించి తనకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ సమావేశంలో కమల్ కుమార్, కావేరి లక్ష్మీబాయి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయితీలోను ఒమ్మివానిపాలెం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, షూలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బడి బయట ఉన్న విద్యార్థులను పాఠశాలలో చేర్పించి అక్షరాభ్యాసాలు చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ప్రసాద్, మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడుబాబు, ఒమ్మి కొటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు నీటి పథకం మంజూరు చేయాలి

రోలుగుంట : తమ గ్రామ జనాభాకు తగ్గట్టుగా అదనపు నీటి పథకం మంజూరు చేసి గ్రామంలో తాగునీటి సమస్య తీర్చాలని కొంతలం గ్రామస్థులు ఒక ప్రకటనలో కోరారు. గ్రామంలో 2,200 పైబడి జనాభా ఉండగా ఎస్సీ కాలనీలో 41 కెఎల్ ఎస్టీ కాలనీలో 10 కెఎల్ సామర్థ్యం గల ట్యాంకులు ఉన్నాయని, బిసిల కాలనీలో మాత్రం ఏ విధమైన తాగునీరు పూర్తి స్థాయిలో సరఫరా కావడం లేదని ప్రకటనలో తెలిపారు. దీనిపై ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి అదనపు నీటి పథకం మంజూరు చేసి తాగునీటి సమస్య మెరుగుపర్చాలని వారు కోరారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**ఎమ్ఈఓ ఆర్.ఆర్.కె నర్శింగరావు, ఎంపిపి గొర్లె ఉమామహేశ్వరరావు**



సబ్బవరం... ప్రభుత్వ పాఠశాలల్లోను బడిఈడు పిల్లలను చేర్పించాలని ఎమ్ఈఓ ఆర్.ఆర్.కె నర్శింగరావు, ఎంపిపి గొర్లె ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని వంగలి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజన్న బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్ఈఓ ఆర్.ఆర్.కె నర్శింగరావు పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసాలు చేయించారు.ఈ సందర్భంగా ఎమ్ఈఓ నర్శింగరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ ఇంటికీ సర్వే చేసి చదువుతున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా వారి తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రైవేట్ స్కూల్‌కు ధీటుగా పిల్లలకు విద్యనందించేలా ఉపాధ్యాయులందరూ బాధ్యత తీసుకోవాలన్నారు.రాజన్న బడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ యూనిఫారమ్ ,పుస్తకాలు, బూట్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఎంపిటిసి యర్రా శ్రీనువాసరావు, ఉపాధ్యాయులు కె.ఎ.హెచ్ ప్రభాకర్,డి.వి రమణి, డి.పి ఫణి తదితరులు పాల్గొన్నారు.

## యండపల్లివలసలో సంచార వైద్య శిబిరం



అరకులోయ : మండలంలో గల యండపల్లివలసలో 104 వాహనం ద్వారా గ్రామంలో డాక్టర్ షేక్ మెహబుబ్ ఆధ్వర్యంలో సంచార వైద్య శిబిరం నిర్వహించి, రోగులను పరీక్షించి మందులిచ్చారు.ప్రతినెల రెండవ ఈ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నాము.కాబట్టి గ్రామంలో రోగులు, గర్భిణిలు ఇతర వ్యాధి గ్రస్తులు గ్రామంలో 104 వాహనం వచ్చినప్పుడు వచ్చి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని వెళ్ళాలని చెప్పారు.

ఈ శిబిరంలో ఫార్మసీస్ట్ శివాజి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్ స్టాఫ్ నర్స్ రాణిలు పాల్గొన్నారు.

## రాయితీపై వేప పిండి పంపిణీ

నాతవరం : రైతులకు రాయితీపై వేప పిండి పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి సిహెచ్.చిరంజీవి తెలిపారు.

శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ గిడ్డంగి కార్యాలయంలో రెండు టన్నులు వేప పిండి పంపిణీకి సిద్ధంగా ఉందన్నారు. కావలసిన రైతులు కార్యాలయాన్ని సంప్రదిస్తే 50శాతం రాయితీతో అందజేస్తామని తెలిపారు

## ఎ.యు. ఎమ్ ప్లానింగ్‌లో ప్రవేశాలకు అవకాశం కల్పించండి

### - పలువురు అభ్యర్థుల ఎదురుచూపులు - వీసీ నాగేశ్వరరావుకు వినతిపత్రం



విశాఖపట్నం : ఆంధ్రాయూనివర్శిటీ ఎమ్ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎ.యు. వీసీ నాగేశ్వరరావుకు టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ నాయుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబులు శుక్రవారం పలు వివరాలతో వీసీకి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఎ.యు. ఎమ్ ప్లానింగ్ కోర్సుల్లో బి ప్లానింగ్, బి ఆర్కిటెక్చర్ విద్యార్హత మేరకే ప్రవేశాలు కల్పిస్తున్నారని వీసీకి తెలియజేశారు. అయితే జాగ్రఫీ, ఎకనామిక్స్, సోషయాలిజీ విద్యార్హత మేరకు ఎమ్ ప్లానింగ్ కోర్సు పూర్తిచేసేందుకు ప్రవేశాలు కల్పించాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో జె.ఎన్.టి.యు. హైదరాబాద్, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో), స్కూల్ ఆఫ్ ప్లానింగ్ & ఆర్కిటెక్టర్, విజయవాడ, ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ (కలకత్తా), ఎఐటిపి, న్యూఢిల్లీ విశ్వవిద్యాలయాలు జాగ్రఫీ, ఎకనామిక్స్ సోషయాలజీ విద్యార్హత మేరకు ఎమ్ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నాయన్నారు. కావున ఇక్కడ ఎయులో కూడా అదే విద్యార్హతపై ఎమ్ ప్లానింగ్ కోర్సుల్లో అవకాశాలు కల్పించారని వీరు వీసీని కోరారు. అలా ప్రవేశం కల్పించినట్లయితే పలువురు విద్యార్థులు, ఉద్యోగులు తక్షణమే ఎ.యు.లో చేరేందుకు సిద్ధంగా వున్నారని వీసీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఎమ్ ప్లానింగ్ కోర్సుల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా వుందని తమ వినతిని పరిగణనలోకి తీసుకుంటే మరింత మంది ఉన్నత విద్యాభ్యాసం సాగించేందుకు దోహదం చేస్తుందన్నారు. వీరి వినతిపై వీసీ నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎ.యు. అకడమిక్ డీన్ సీనియర్ ప్రొఫెసర్ ఎం.వి.ఆర్. రాజును ఆదేశించారు.

# విజయభాను సంపాదకీయం

## అంతరిక్ష రక్షణ విధానం

అంతరిక్షంలో పరిశోధనశాలను నిర్మించతలపెట్టడం శాస్త్ర సాంకేతికరంగంలో భారత్ సాధిస్తున్న అభివృద్ధికి మరో సంకేతం. చంద్రుడి మీద పరిశోధనకు చంద్రయాన్-2 పథకాన్ని చేపట్టినట్టు, రోదసిలోకి భారతీయలను పంపేందుకు గగన్‌యాన్ పథకాన్ని చేపట్టినట్టు ఇస్రో మరుసటిరోజే అంతర్జాతీయ పరిశోధనశాలను నిర్మిస్తున్నట్టు వెల్లడించి సంచలనం సృష్టించింది. 2030 నాటికి ఈ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని భారత్ భావిస్తున్నది. భారత్ ఇతరదేశాల పొత్తులేకుండా సొంతంగా ఈ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించతలపెట్టడం కూడా విశేషమే. ఇప్ప టివరకు అమెరికా, రష్యా, చైనా దేశాలు మాత్రమే సొంత అంతరిక్ష కేంద్రాలను నిర్మించుకున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఈ మూడు పెద్ద దేశాలతో పాటు కెనెడా, జపాన్ తదితర దేశాలు భాగస్వాములుగా ఉన్నాయి. ఎంతోమంది శాస్త్రవేత్తలు ఐఎస్-ఎస్‌కు వెళ్లి అక్కడ పరిశోధనలు సాగించుకొని తిరిగివచ్చారు. మొదట భారతీయ శాస్త్రవేత్తలు రష్యా సహకారంతో ఐఎస్ఎస్‌కు వెళ్లి శిక్షణ పొందుతారు. ఆ తర్వాత మన సొంత అంతరిక్ష కేంద్రం సిద్ధం కాగానే అం దులో ప్రయోగాలు సాగిస్తారు. కొన్ని పరిశోధనలను భార రహిత స్థితిలో సాగించవలసి ఉంటుంది. ఔషధరంగంతో పాటు, ఖగోళ జీవశాస్త్రం, అనేక ఖగోళం, అంతరిక్షం, భౌతిక ధర్మాల పరిశీలన, వాతావరణం వంటి పలురంగాల్లో పరిశోధనలకు ఈ అంతర్జాతీయ పరిశోధనాశాల ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. భారత్ నిర్మించతలపెట్టేది మిగతా దేశాల మాదిరిగా భారీ పరిశోధనాశాల కాదు. అయినప్పటికీ మనకంటూ సొంత పరిశోధనశాల నిర్మించుకోవడమే గొప్పతనం. భారత్ ఆర్థికశక్తిగా ఎదుగుతున్న నేపథ్యంలో తన ప్రయోజనాల పరిరక్షణ కోసం భద్రతా ఏర్పాట్లు చేసుకోకతప్పదు. పొరుగునే ఉన్న చైనాను దృష్టిలో పెట్టుకొని భారత్ యుద్ధ వ్యూహాలను రూపొందించుకోవలసి వస్తున్నది. అంతరిక్షాన్ని యుద్ధానికి వేదికగా కాకుండా శాంతియుత అవసరాల కోసమే వాడుకోవాల నేది భారత్ సాంప్రదాయ విధానం. కానీ అంతర్జాతీయరంగంలో వచ్చిన మార్పుల వల్ల భారత్ కూడా ఈ దిశగా అడుగులు వేయక తప్పడంలేదు. అంతర్జాతీయ రంగంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకునే పరిస్థితి లేదు. బలమైన రాజ్యాల మాటే చెల్లుబాటు అవుతున్నది. ఈ నేపథ్యంలో భారత్ ప్రపంచ శాంతికోసం తన వంతు ప్రయత్నాలను కూడా కొనసాగించాలె. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలోనే నెహ్రూ దార్శనికతతో పలు వైజ్ఞానిక రంగాల పరిశోధనల కు పునాది వేశారు. అణు శక్తి మొదలుకొని అంతరిక్ష శోధన వరకు భారత్ ఇవాళ ఈ దశలో ఉండటానికి ఆ పునాదులే కారణం. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లవుతున్న సందర్భంగా గగన్‌యా న్ పథకం పేర 2022లో రోదసిలోకి భారతీయులను పంపాలని ఇస్రో నిర్ణయించడం సముచితంగా ఉన్నది. గగన్‌యాన్ పథకంలో భాగంగా మన శాస్త్రవేత్తలు వారం పదిరోజులు మాత్రమే గగనయానం చేసినా అది మనదేశ వైజ్ఞానిక రంగ చరిత్రలో మైలురాయి అవుతుం ది. భూ కక్ష్యలో పరిశోధనశాలను నిర్మించుకోవ డం కూడా ఈ గగన్‌యాన్ పథకానికి కొనసాగింపే. చంద్రయాన్-2, గగన్‌యాన్ రెండూ దేశం చేపట్టబోయే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులే. చంద్రుడి దక్షిణ ధ్రువం మీద పరిశోధనలను ఇప్పటివరకు ఏ దేశమూ చేయలేదు. భారత్ స్వయంగా చంద్రుడి తలం మీద తిరుగాడే పరికరాన్ని (రోవర్) దింపి పరిశోధనలు సాగించనుంది. ఇది మన దేశమే సొం తంగా చేపట్టబోయే ప్రాజెక్టు. వచ్చే నెల 15వ తేదీననే మన అంతరిక్ష నౌక చం ద్రుడి వైపుగా ప్రయాణం సాగించబోతున్నది. భవిష్యత్తులో చంద్రుడి మీద స్థావరాలను నెలకొల్పడం, అక్క డి వనరులను ఉపయోగించుకోవడం కోసం పెద్ద దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అందువల్ల చంద్రయాన్-2 ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ప్రయోజనాలున్నాయి. అంతరిక్షాన్ని ఆసరాగా చేసుకొని యుద్ధాన్ని ఎట్లా సాగించాలనే వ్యూహాలను రూపొందించడానికి డిఫెన్స్ స్పేస్ రిసెర్చ్ ఏజెన్సీ (డీఎస్ఆర్ఓ) ఏర్పాటుకు భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. త్రివిధ దళాలతో సమన్వయం చేసుకోవడానికి శాస్త్రవేత్తల బృందాన్ని ఏర్పాటుచేస్తున్నారు. అంతరిక్షయుద్ధానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడానికి కూడా భారత్ సిద్ధపడుతున్నదనేది మరో విశేషం. ప్రపంచంలోని పెద్ద దేశాలన్నీ అంతరిక్షాన్ని కూడా వేదికగా చేసుకుంటున్నాయి. కమ్యూనికేషన్ వ్యవస్థలను కాపాడుకోవడం, శత్రుదేశాల వ్యవస్థలను ధ్వంసం చేయడం, శత్రు దేశాలపై నిఘా వేయడం, ఉపగ్రహ వ్యవస్థల ఆధారంగా నియంత్రణలు, ఆదేశాలు సాగించడం తప్పనిసరైంది. అంతరిక్ష హంగుల ద్వారా శత్రు దేశానిది పైచేయి కాకుండా ఉండాలంటే, ఆ రంగంలో కూడా దీటుగా ఎదుగక తప్పదు. ఇటీవలే అంతరిక్షంలోని ఉపగ్రహాన్ని పేల్చివేసే ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించడం కూడా భారత్ అంతరిక్ష రక్షణ విధానంలో భాగమే.

## కోరమండల్ సంస్థలో ఘనంగా "వరల్డ్ బ్లడ్ డోనర్ డే"



సింథియా: కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆవరణలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో లెర్నింగ్ అండ్ డవలప్‌మెంట్ సెంటర్ వద్ద శుక్రవారం ఘనంగా "వరల్డ్ బ్లడ్ డోనర్ డే" ని నిర్వహించారు. లయన్స్ బ్లడ్ బ్యాంక్ వారి పర్యవేక్షణలో కోరమండల్ పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులందరూ సమిష్టిగా స్వచ్ఛందంగా రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేసారు. ఈ కార్యక్రమాన్ని కోరమండల్ కార్పొరేట్ సంస్థ ప్రతినిధి (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్) అమీర్ అల్వీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి, స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తద్వారా ప్రాణాపాయంలోఉన్న వారిని రక్షించాలని కోరారు. ఆపద సమయంలో రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇది అత్యంత భాదాకరమైన విషయమని అన్నారు. రక్తదానం వలన దాతకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, దీనిపై అపోహాలు పడవలసిన అవసరం లేదని అన్నారు. ముఖ్యంగా యువత రక్తదాన శిభిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సుమారు 12సం. నుంచి రక్తదాన కార్యక్రమాన్ని మే, జూన్ నెలలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి సహయ సహకారాలందిస్తున్న కోరమండల్ యాజమాన్యానికి కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు యూనియన్ ప్రతినిధులు ధన్యవాధాలను తెలిపారు. యూనియన్ ప్రతినిధి సి.హెచ్ నర్శింగరావు మాట్లాడుతూ కోరమండల్ ఎంప్లాయిస్ ఇటువంటి సమాజహిత కార్యక్రమాలను నిర్వహించి మిగిలిన కర్మాగారాలకు ఆదర్శంగా నిలవడం ఆనందంగా ఉందని అన్నారు. సుమారు 200మంది స్వచ్ఛందంగా రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేసినట్లు లైన్స్ బ్లడ్ బ్యాంక్ అధికారి దుర్గా ప్రసాద్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోరమండల్ వైజాగ్ హెడ్ కుమరేషన్, జి.యం.రంగకుమార్, యూనియన్ ప్రతినిధులు ఎస్.యం.భాషా, ఎ.రామరాజు,పి.సుధాకర్, పియన్ఎస్ఎన్ నాయుడు, కె.సంతోష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఆశ్రమంలోని అనాధపిల్లలకు అన్నదానం



గాజువాక: జీవీయంసీ 49వ వార్డు ప్రకాష్‌నగర్ ప్రాంతానికి చెందిన యశ్వంత్ 6వ జన్మదిన సందర్భంగా ఆటోనగర్‌లోని స్ఫూర్తి ఆశ్రమంలోని ఆనాధపిల్లలకు శుక్రవారం అన్నదానాన్ని నిర్వహించారు. పిల్లలకు మిఠాయిలను పంచి ఆనాధులమధ్య నిరాడంబరంగా యశ్వంత్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుడు తల్లిదండ్రులు అనుష, ఉదయ్‌లు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టిన రోజు వేడుకలను స్పూర్తి ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ సేవా గుణం కల్గి వుండాలని, మన సంపాదనలో ఎంతోకొంత ఆనాధులకు పంచి పెట్టాలని, తద్వారా సంఘంలో మంచి గుర్తింపుతోపాటు మనశ్శాంతి కల్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ తాత వరహాలు, అమ్మమ్మ శ్రీదేవి మామయ్య పెదరెడ్ల ప్రకాష్, స్పూర్తి ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**విశాఖ పోర్టు, శృంగమణి పర్వతంపై చేసిన శ్రీనివాసుని కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం స్వామి వారికి ఉత్సవం నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు గరుడ వాహనంపై పురవీధుల్లో విహరిస్తుంటే ఆ మనోహర దృశ్యాన్ని చూడడానికి భక్తకోటి తరలివాచ్చరు. కల్యా ణోత్సవాల్లో భాగంగా ఈనెల 16వతేదీన శ్రీనివాసుని తెప్పోత్సవమహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో బండారు ప్రసాద్ తెలిపారు.**






**బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న 27వవార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, ఆర్‌బిఎంయుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, విద్యార్థులు కనకాల వీధి, యల్లమ్మతోట, చాకలిపేట, డాబాగార్డెన్స్ ప్రాంతాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.**

## టీం కర్ణాటకకు అమిత్ షా ప్రశంసలు

బెంగళూరు: దక్షిణాదిన అద్భుతమైన ఫలితాలను అందించారని టీమ్ కర్ణాటకపై బీజేపి జాతీయ అధ్యక్షుడు హోమంత్రి అమిత్‌షా ప్రశంసల వర్షం కురిపించారు. ఢిల్లీలో గురువారం జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గాల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించిన షా కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో కూడా ఈ సారి చెప్పుకోదగ్గ స్థానాలు లభిస్తాయని గట్టిగా విశ్వసించానని అయితే ఒక్కసీటు కూడా రాకపోవడం ఒకింత నిరాశపరిచిందన్నారు.

ప్రత్యేకించి కర్ణాటకలో ఏకంగా 25 సీట్లను అందించిన టీమ్ బీజేపి కర్ణాటకను ఆయన పలుమార్లు అభినందించారు. పార్టీ విజయాలకు సంబంధించిన నివేదికను సీనియర్ నేత బిఎల్.సంతోష్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస-జెడిఎస్ నేతల మధ్య లుకలుకల కారణంగా ఈ సారి మండ్య, మైసూరు, కోలారు, చిక్కబళ్ళాపురం, చామరాజనగరలలో పుంజుకోగలిగామని ఈ నివేదికలో పేర్కొన్నారు.

## సమకవి సమయం

### జయహో సినారె

తెలుగు సాహితీ మాగాణీలో...
'సినారె' మీరు చేసిన సేద్యం
తెలుగు సాహితీ కళామ తల్లికి
కంఠాభరణమై శోభితం
'గజళ్ళు' 'ప్రపంచ పదులు'
గేయాలు - సినీమా పాటలు
ఒకటేమిటి అన్ని ప్రక్రియల్లోనూ...
సినారె మీ సాహితీ సేద్యం అద్భుతం
పద్యకవిగా - ప్రారంభించి
వచన కవితా హారాలు నేసిన
నిరంతర విద్యార్థి- కాలాన్ని బట్టి మారే...
కార్య సాధకుడు మీరే సినారె
సినారె మీరు దివంగతులైనా
మీ కీర్తి మా గుండెల్లో అజరామరం
మీ విశ్వంభర మా హృదయ మాగాణీలో
నిరంతరం జైకేతనం

...కవితా రచన
మహ్మద్ అబ్దుల్ అజీజ్

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : త్రయోదశి ప.2.42; విశాఖ ఉ.10.37; ప.వ.2,35ల 4.10.

శనివారం 15-06 -2019

**a మేషం** : వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. **b వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంత రంగిక విషయాలలో తలదూర్చకండి. **c మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. **d కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **e సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాటపడవలసి వస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **f కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కానవస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయా ణాలు అనుకూలిస్తాయి. **g తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపా రస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగు తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. రాజకీయాల్లో వారికి తెలివి తేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **h వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవుతారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **i ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. **j మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. నూతన అగ్రమెంట్లు వాయిదా వెయ్యండి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధికమవుతాయి. **k కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహు మతులు అందజేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **L మీనం** : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికారులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడి దుడుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

# శ్రీ రామ నామ స్మరణంతో జగదానందం



### సంకీర్తన

**భారత ఇతిహాస చరిత్రలో శ్రీరామచంద్రుడిది ప్రత్యేక స్థానం. ఒక పరిపూర? మానవుడిగాసాక్షాత్తు శ్రీ మహావిష్ణువే అవతరించిన రూపమది. పిత ృవ్యాక్య పరిపాలకుడిగా, ఏకపత్నీవతుడిగా, సకల గుణాభి రాముడిగా, కరుణా పయోనిధిగా, అగ్రజుడిగా, తండ్రిగా, ప్రజాపాలకుడిగా ... ఇలా ఏ రూపంలో చూసిన సకల గుణాలు శ్రీరామునిలో కనిపిస్తాయి. చైత్ర మాసంలో నవమినాడు శ్రీరామనవమి పర్వదినం వస్తుంది. శ్రీమహావిషు?వు దశావతరాల్లో త్రేతాయుగంలో శ్రీరాముని అవతారంలో దశరథ, కౌసల్యకు ప్రథమ పుత్రుడిగా జన్మించాడు.త్రమాసమంటే లేలేత మామిడి కాయలు పండే కాలమది. వసంతరుతువులో చైత్ర మాసంలో నవమి నాడు పునర్వసు నక్షత్రంలో శ్రీరామ చంద్రప్రభు భువిపై అడుగుపెట్టారు. మానవ జీవితమంటే ఎలా వుండాలో ఆయన ఆచరణలో చూపించారు. విద్యార్థిగా, యువరాజుగా, తండ్రి మాటను ఆలకించి వనవాసానికి వెళ్లడం, వానరులతో స్నేహం, లంకా విజయం... తదితర ఘట్టాల్లో ఆయన ప్రదర్శించిన తీరు అనన్యం. ప్రాణసఖి సీత అన్వేషణలో కూడా ఎలాంటి ఆగ్రహానికి లోను కాకుండా వుండటం ఆ నిండు వ్యక్తిత్వానికి నిదర్శనం. తనసేవలో అలరించిన ఆంజనేయునికి సముచితస్థానమివ్వడం ఆ కోవలోనిదే.**



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# రైతులకు వరి విత్తనాలు పంపిణీ

గొలుగొండ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గొలుగొండలో శుక్రవారం రైతులకు వరి విత్తనాలను గొలుగొండ ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రైతులకు రాయితీపై అందజేస్తున్న ఎరువులు విత్తనాలు యాంత్రీకరణ సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారి మధుసూదన రావు మాట్లాడుతూ మండ లానికి ఆరు రకాలైన వరి వంగడాలు 500 క్వింటాళ్లు వచ్చాయన్నారు. విత్తనాలను పిఎసిఎస్ కార్యాలయంలోనూ, కేడీపేట గ్రోమోర్ దుకాణం వద్ద అందుబాటులో ఉంచామన్నారు. విత్తనాలు కావల సిన రైతులు తమ ఆధార్ కార్డుతో వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చోద్యం పిఎసిఎస్ అధ్యక్షులు కొల్లాన కొండలరావు, స్థానిక ఎంపిటిసి గండెం ఈశ్వరరావు, పాత మల్లంపేట మాజీ సర్పంచ్ లెక్కల సత్యనారాయణ, గెడ్డం నానాజీ, ఆత్మ బిటియం చిటికెల లక్ష్మి, కిషోర్ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, పిఎసిఎస్ అధ్యక్షులు

## ఓవర్ లోడ్‌తో వెళుతున్న లారీని పట్టుకున్న పోలీసులు

భీమునిపట్నం : ఓవర్ లోడ్‌తో వెలుతున్న లారీని తగరపువలస బ్రిడ్జి దగ్గర పట్టుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఎస్.ఐ సంతోష్ కుమార్ ఇచ్చిన వివరాలు మేరకు విజయనగరం నుంచి విశాఖపట్నం వైపు 22 ఎద్దులతో వెలుతున్న లారీని పట్టుకొని లారీ డ్రైవర్ నాగరాజు ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఒక లారీలో 14 ఎద్దులు మాత్రమె తీసుకొని వెళ్ళాలని కానీ 22 ఎద్దులను తీసుకుని వెళ్లడం వల్ల లారీని ఆపి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నామని జీవ హింస నిరోదక చట్టం పై ముగ్గురుమీద కేసు నమోదు చేసామని ఎస్.ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు అలీవర్ రాయ్



భీమునిపట్నం : తగరపువలస మార్కెట్ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను జనసేన పార్టీ జిల్లాకార్యనిర్వాహక కార్యదర్శి అలీవర్ రాయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున బాధితులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందించాలనీ తెలిపారు. అంతే కాకుండా ఈ ప్రాంతంలో ఫైర్ ఇంజిన్ ఒకటే ఉందని దానిలో నీరు అంతంత మాత్రమే ననీ మరోక ఫైర్ ఇంజిన్ ఉంటే ఉప యోగపడుతుందని అన్నారు.

# తగరపువలస మార్కెట్ లో భారీ అగ్నిప్రమాదం

## సుమారు యాభై లక్షల ఆస్థి నష్టం



భీమునిపట్నం : తగరపువలస్ మార్కెట్‌లో గురువారం అర్ధ రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న ఘటనలో సుమారు యాబై లక్షలు రూపాయల వరకూ ఆస్థినష్టం సంభవించి ఉంటుందని అధికారులు అంచనా వేసారు. బాధితులు ఇచ్చిన వివరాలు ప్రకారం గురువారం అర్ధరాత్రి 12గంటల సమయంలో మార్కెట్లో షాపులు కాలిపోతున్నాయని చెప్పడంతో వెంటనే వచ్చి చూడగా విపరీతంగా మంటలు చెలరేగడంతో దుకాణాలు అప్పటికే ఆగ్నికి ఆహుతయ్యాయనీ బాధితులు వాపోయారు. మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేయడానికి వీలు లేకుండా సరుకులు మొత్తం బూడిద పాలయినట్లు బాధితులు వాపోయారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 73 వరకూ దుకాణాలు ఆహుతయినట్లు తెలిపారు. గతంలో చిన్న చిన్న అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయే తప్ప ఇంత ఘోరంగా ఎప్పుడూ జరగ లేదని, మాంసం దుకాణాలు, గ్రుడ్లు దుకాణాలు, నూనె, గాజులు, కారం, కిరాణా, కాయగూరలు 73 షాపులు మంటల్లో చిక్కుకున్నాయి. దీంతో రూ. యాబై లక్షలు రూపాయలు వరకూ ఆస్తి నష్టం జరిగి ఉంటుందని బాధితులు చెపుతున్నారు .అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పంటించి ఉంటారని బాధితులు ఆరోపించారు. సర్వస్వం కోల్పోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు .తగరపు వలసలో దుకాణ సముదాయాల అగ్నిప్రమాదం పై మంత్రి అవంతి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అత్యవసర సహాయంతో పాటు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.

## హిందీ పరిక్షల ఫీజు చెల్లింపుకు ఆఖరు తేది ఈ నెల 30

భీమునిపట్నం : దక్షిణ బారత హిందీ ప్రచార సభ చెన్నయి వారు నిర్వహిస్తున్న హిందీ పరీక్షలకు ఎతువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల ముప్పయి లోపు పరీక్ష ఫీజు చెల్లించి సబంధిత దరఖాస్తును నింపి అందజేయాలని అదర్స్ హిందీ ప్రేమిమండలి ఆద్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు తెలిపారు. ఈ పరిక్షలకు ఉచిత శిక్షణా తరగతులు ప్రతీ నెల రెండవ శనివారం మరియు ఆదివారాలలో స్థానిక పండిట్ నెహ్రు నగరపాలిక ఉన్నత పాఠశాలలో ఉదయం సాయంత్రం జరుగుతాయని ఆయన అన్నారు.

## బాబోయ్ ఎండలు

### - ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు

దేవరాపల్లి : మండిన ఎండలతో మండల ప్రజల బెంబేలెత్తుతున్నారు. కానీ వినీ ఎరుగని రీతిలో ఎండలు అగ్నిగుండాన్ని తలపిస్తున్నాయి, ఒక్క పక్క ఎండలు, మరో పక్క ఉక్కపొతతో పిల్లలు, వృద్ధులు, ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం 8 గంటలనుంచి ఎండలు మండిపోతున్నాయి ,దీనితో ప్రజలు తీవ్ర అస్వస్థలకు గురౌతున్నారు .వెచ్చని వడగాల్పులతో జనం విలవిలలాడుతున్నారు .మరో పక్క విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిసేస్తుంది. శుక్రవారం తరుచూ విద్యుత్ అంతరాయం కలగడంతో ప్రజల బాధలు ఇక వర్ణనాతీతం,ఈ బాధలు ఇంకా ఏంళ్లలోనని మధన పడుతున్నారు .వర్షాల కోసం కళ్ళు కాయలు చేసుకొని ఆకాశం వైపు జనం ఎదురుసూస్తున్నారు.

## 16న జిల్లాస్థాయి చదరంగం పోటీలు

పెద్దాపురం : పెద్దాపురం మండలం ఆర్‌బి పట్నం గ్రామంలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వతేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 3వ వివేకానంద జిల్లా స్థాయి చదరంగం పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అండర్ 7,9,11,13,15 ఓపెన్ కేటగిరిలో రెండు విభాగాలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు అదే రోజు బహుమతి ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## డీలర్లు నిబంధనలు పాటించాలి

పెద్దాపురం : ఎరువులు విక్రయించే డీలర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయశాఖ జిల్లా సంచాలకులు కె.వి.వి.ప్రసాద్ హెచ్చరించారు. పెద్దాపురం పట్టణంలో గల రైతు శిక్షణా శిబిరంలో ఒకరోజు విత్తనాలు, పురుగుమందులు, ఎరువులపై జరిగిన శిక్షణా కార్యక్రమానికి ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిష్టర్లు, బల్లు పుస్తకాలు నిర్వహించాలని, ఖరీఫ్‌లో వరి విత్తనాలు మొలకల శాతాన్ని సరిచూసుకున్న తరువాత రైతులకు విక్రయించాలని తెలిపారు.

డీలర్లు దుకాణాల వద్ద స్టాక్ వివరాలు తెలిపే సమాచారం తప్పనిసరిగా ఉంచాలని, చట్టవిరుద్ధమైన చర్యలకు ఎవరూ పాల్పడరాదని ప్రసాద్ తెలిపారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయశాఖ ఉప సంచాలకులు రామారావు, శిక్షణా కేంద్రం డి.డి.బోసుబాబు, తుని వ్యవసాయ సహాయ సంచా లకులు పద్మశ్రీ, జగ్గంపేట ఎడిఎ చంద్రశేఖర్, వివిధ మండలాల వ్యవసాయ శాఖాధిపతులు తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి

### - రాజన్న బడిబాటలో వైఎస్ఆర్ సిపి యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబూరావు



దేవరాపల్లి : ప్రభుత్వ బడుల్లోనే మీ పిల్లలకు బంగారు భవిష్యత్‌తో కూడిన ఉత్తమ విద్యను అందించడం జరుగుతుందని మండల వైఎస్ఆర్ సిపి యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావు, అన్నారు. మండలంలోని శుక్రవారం బోయిలకింతాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదేళ్లు నిండిన చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. అనంతరం ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , నవరత్నాల్లో ప్రకటించిన అమ్మఒడి కార్యక్రమం ద్వారా ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులు బడికి పంపితే చాలు పదిన్నర వేలు (15000) రూపాయలు వచ్చే ఏడాది జనవరి 26 వ తేదీ నుంచి అందించడం జరుగుతుందని మన యువ నాయకులు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగనన్న ప్రకటించడం జరిగిందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి మంచి ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ తంగుడుపల్లి నూకరత్నం ,స్వయం వరపు దేముడు, తంగుడుపల్లి అప్పారావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండము నాయుడు, ఉపాధ్యాయులు సునీల్, గంగునాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రక్తదాన దినోత్సవం



గాజువాక: జీవీయంసీ 50వ వార్డు బిసిరోడ్డు కాకతీయ జంక్షన్ వద్ద వైకాపా నాయకులు దొడ్డి రమణ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైసిపీ యువ నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానంలో ప్రాణదానం చేయవచ్చునని, రక్తదాన కార్యక్రమంలో యువత ఎక్కువగా పాల్గొనాలని అన్నారు. దొడ్డిరమణ మాట్లాడుతూ రక్తదానం చేయడంవలన మరోకరికి ప్రాణదానం చేసినట్లే అని అన్నారు. ఆపద సమయంలో రక్తం దొరకకపోవడం వలన ఎందరో ప్రాణాలను పోట్టుకుంటున్నారని, ఈ రక్తదానం వలన వారికి ఎంతో ఉపయోగమని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు, గర్భినీ స్త్రీలకు, ప్లేట్‌లెట్స్ తక్కువైనవారికి ఈ రక్తదానం వలన ఎంతో ఉపయోగమని అన్నారు. ప్రతీ ఒక్కరూ రక్తదాన కార్య క్రమంలో స్వఛ్ఛందంగా పాల్గొనాలని కోరారు. సుమారు 98మంది రక్తదాన శిభిరంలో పాల్గొన్నారని వారికి డోనర్ సర్టిఫికేట్లను అందజేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తుంపాల తాతారావు, పాల అప్పలరెడ్డి, బొచ్చల త్రిమూర్తులు, మార్డపూడి పరదేశి, కేసారపు సతీస్, సంపంగి సూరిబాబు, మంత్రి మంజుల, పుష్ప, పూడి శాంతి, శ్రీనివాసగౌడు, గిరిజాల వెంకటరాజు, డా.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రావుల చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీయంసీ కమిషనర్



గాజువాక: జీవీయంసీ 58వ వార్డు కూర్మన్నపాలెంలోని రావుల చెరువు అభివృద్ధి పనులను జీవీయంసీ కమీషనర్ హరినారాయణ్, జోన్-4జెడ్సీ, ఎపియుజిఅండ్ బిసి జెడ్‌ఎంలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియోషన్ కార్యదర్శి బొండాఎల్లాజీరావు, అధ్యక్షుడు బొమ్మిశెట్టి భాస్కరరావులు నిర్వహిస్తున్న పనులలో నాణ్యతలోపాలని నత్తనడకన జరుగుతున్న విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు.

స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులను నాణ్యతపరమైన విష యాలలో రాజీ పడవద్దని, పనులను వేగవంతం చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోనికి తీసుకు రావాలని ఆదేశించారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణంకు సహకారాన్ని అందించిన కమీషనర్‌కు రావుల చెరువు అభివృద్ధి కమిటీ తరుపున ధన్యవాదాలను తెలిపారు.

# దోమకారక వ్యాధులు మలేరియా, డెంగ్యూ నివారణపై ప్రత్యేక కార్యాచరణ



విశాఖపట్నం : దోమకారక వ్యాధులైన మలేరియా, డెంగూ నివారణపై ప్రత్యేక శ్రద్ధవహించాలని జిల్లా కలెక్టర్ మరియు జివియంసి ప్రత్యేక అధికారి వి.వినయ్‌చంద్ పేర్కొన్నారు. జివియంసి కమిషనర్ ఛాంబర్‌లో జివియంసి అభివృద్ధి, పారిశుధ్యం, దోమకారక వ్యాధులపై శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జివియంసి నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అదేవిదంగా వ్యాధి సోకిన ప్రాంతాలలో పెద్ద ఎత్తున సర్వయిలెన్స్, ఐ.ఇ.సి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. జోనల్, వార్డు ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని ప్రస్తుతం ఉన్న 810 మలేరియా సిబ్బందిని 170 బృందాలుగా హైరిస్క్ ప్రాంతాలలో ఒకటికి రెండు సార్లు సర్వయిలెన్స్ నిర్వహించాలని సూచించారు. గత సంవత్సరం కంటే జ్వరాలు తగ్గు ముఖం పట్టాయని, ఏప్రిల్ నెలలోనే రెండు రోజులు ప్రత్యేక సర్వయిలెన్స్ నిర్వహించడం జరిగిందని జివియంసి కమిషనర్ హరినారాయణన్ తెలిపారు. దోమల ఉత్పత్తి, వ్యాప్తి నిరోధానికి అన్ని చర్యలు తీసుకోవడం ద్వారా అందరి లక్ష్యం "జీరో బ్రీడింగ్" కావాలని అభిప్రాయపడ్డారు. జివియంసి కార్యక్రమాలు త్రాగునీటి ప్రాజెక్టులు, డ్రెయిన్ క్లియరెన్స్ తదితర కార్యక్రమాల గురించి కమిషనర్ హరినారాయణన్ వివరించారు. సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ (జెన్) జివివియస్ మూర్తి, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, సి.పి విద్యుల్లత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యస్.ఇలు వినయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, ప్రసాదరాజు,వై.శ్రీనివాసరావు, ఏడిహెచ్ దామోదర్, యస్.ఇ పల్లంరాజు హాజరైనారు.

## రావెల చెరువు, అమృత్ పనులు పరిశీలించిన కమిషనర్



విశాఖపట్నం : గాజువాక 5వ జోన్‌కు చెందిన రావెల చెరువు, లోతు, డ్రెయిన్ల పనులను జివియంసి కమిషనర్ హరినారాయణన్ శుక్రవారం సందర్శించి పలు సూచనలు చేశారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జూన్ 30వ తేదిలోగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అవసరమైన ఇన్‌లెట్-అవుట్‌లెట్ రాక్ పిఛింగ్, తదితరాలను సక్రమంగా చేయాలని ఆదేశించారు. చెరువులొ పిచ్చి మొక్కలు తొలగించాలని కోరారు. అనంతరం యస్.టి.బి.ఎల్ దగ్గరలోని రైల్వేట్రాక్ వద్ద అండర్ పైపులైను పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యటనలో సూపరింటెండింగ్ఇంజనీర్ వినయ్‌కుమార్, ప్రసాదరాజు, వెంకటేశ్వరరావు, ఇఇ రాయలబాబు, వేణుగోపాల్, రాజారావు, జోనల్ కమిషనర్ చక్రధర్, మాజీ కార్పొరేటర్ లేల్ల కోటేశ్వరరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, ఏసిపి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరియాం పేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు

యానాం : శివారు ప్రాంతమైన గిరియాం పేట గ్రామంలో పాఠశాల పాఠశాల స్థాయిని జూనియర్ కళాశాల స్థాయికి పెంచుతూ శుక్రవారం ఉదయం ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా ,ప్రాంతీయ విద్యా శాఖ అధికారి కాలే సాయినాథ్ లు జూనియర్ కళాశాల సంబంధించిన ప్రవేశ ధరకాస్తులు విద్యార్థులకు అందజేశారు. స్థానిక గిరింపేట లోని విద్యార్థులు పదో తరగతి తర్వాత ఇంటర్ చదివేందుకు యానం పంపించాలంటే తల్లిదండ్రులకు ఇబ్బందికర పరిస్థితులు కారణంగా పిల్లల చదువులను పదోతరగతితో ఆప్ వేస్తున్నారని సంగతి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి ఇ మల్లాడి క ృష్ణారావు కి తెలియటంతో గిరియాం పేట పాఠశాల ఆవరణలోనే జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 2019 20 విద్యాసంవత్సరానికి సంబంధించి కోర్సులను అందించేందుకు గాను కళాశాలను ఏర్పాటు చేశారు దీనికి సంబంధించి పరిపాలన అధికారి, ప్రాంతీయ విద్యాధికారు లు శుక్రవారం జూనియర్ కళాశాల ను పరిశీలించి విద్యార్థులకు దరఖాస్తులను అందజేశారు ఈ కార్యక్రమంలో గిరియాం పేట పేట పాఠశాల ప్రధానో పాధ్యాయుడు త్రిమూర్తులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులకు పరిహారం మంజూరు

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ప్రభుత్వం అందించే పరిహారాన్ని పదికోట్ల 65వేల రూపాయలను శుక్రవారం పుదుచ్చేరి ఆరోగ్య , మత్స్య శాఖల మంత్రి మల్లాడి క ృష్ణారావు శుక్రవారం బాధితులకు అందజేశారు 45 రోజుల పాటు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా ఉండటంతో వారికి ప్రతి ఏడాది ప్రభుత్వం అందించే నిషేధ సమయంలో పరిహారం మంత్రి మల్లాడి అందజేశారు.

CHANGE OF NAME
I, GAADHAM ACHUTAMMA W/o. Gaadham Venkanna, Resident of Dopperla SC Colony, Atchutapuram, Visakhapatnam-531021 do hereby declared that changed my old name GAADHAM ACHUTAMMA to new name GAADHAM ATCHIYYAMMA I request all to consider my name GAADHAM ATCHIYYAMMA

PASSPORT MISSING
I, KATTA KIRAN KUMAR MY Passport lost while travelling from 104 area to NAD Kotharoad on Two Wheeler. PASSPORT No: N5373365 Finders Contact Door No: 38-39-23, SK Resdency, Bapuji Nagar, 104 Area, Visakhapatnam. Cell No: 9290593339

# బాలాజీ కెమికల్‌లో భారీ పేలుడు

## : ముగ్గురుకి తీవగ్రాయాలు

విజయనగరం: జిల్లాలోని బొబ్బిలిలో శుక్రవారం బాలాజీ కెమికల్‌లో భారీ పేలుడు సంభవించింది. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే విజయనగరం కేంద్ర ఆసుపత్రికి చికిత్సకై తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజిహెచ్‌కు మెరుగైన చిక్సితకై తరలించారు. ఇందులో 70 శాతం కాలిన గాయాలతో బాధపడుతున్న చింతాడ గోపాలనాయుడు అనే కార్మికుడిని ఈరోజు మధ్యాహ్నం కెజిహెచ్‌కు తరలించారు. రామబద్రపురం మండలం చింతలవలసకు చెందిన పతివాడ శ్రీనివాసరావు అనే కార్మికునికి 30 శాతం గాయాలైయ్యాయి. బాడంగి మండలం భీమవరం గ్రామానికి చెందిన అఉల్ల గోవిందరావుకు 30 శాతం గాయాలైయ్యాయి. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ాఈతారామరాజు ఆధ్వర్యంలో క్షతగాత్రులకు వైద్య చికిత్సలే అందిస్తున్నారు. గాయపడిన వారి వైద్య సహాయం, చికిత్సలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంకటరమణారెడ్డి, ఆర్‌డిఓ మురళి క్షతగాత్రులను వెంటనే పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్‌కు వివరాలు అందించారు.

## శ్రీక్షేత్రమ్‌లో విద్యాలక్ష్మీకి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం విద్యాలక్ష్మికి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం ప్రధాన అర్చకులుచామర్తి రమేష్ ఆచార్యులు, భద్రం విద్యాసాగర్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ విద్యాలక్ష్మీకి స్నపనము, పంచామృత అభిషేకాలు, అర్చన గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ,ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ ఒక విప్లవాగ్ని కణం - డాక్టర్ బైరవభట్ల ఆదిత్య



ఎరుగని పువ్వుల్లారా,ఐదారేళ్ల పాపల్లారా, మీదే మీదే సమస్త విశ్వం, మీరే లోకపు భాగ్య విధాతలు అని చిన్నారులను ఉద్దేశించి చెప్పిన కవిత్వాన్ని విద్యార్థులకు వినిపించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జక్కు రామకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన కవితా పునాదులపై అభ్యుదయ సాహిత్య భవంతిని శ్రీశ్రీ నిర్మించారని అన్నారు. ఈ

విజయనగరం: మహాకవి శ్రీశ్రీ ఒక విప్లవాగ్ని కణమని ప్రముఖసాహితీవేత్త, గురజాడ స్మారక పురస్కార గ్రహీత డాక్టర్ బైరవభట్ల ఆదిత్య అన్నారు. తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీశ్రీ వర్ధంతిని పురస్కరించుకుని గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ శ్రీశ్రీ దృష్టిలో విప్లవమంటే మార్పు, విప్లవమంటే సర్వమానవ సౌభ్రాతృత్వం అని అన్నారు. ఏమీ సందర్భంగా తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ కలిసి డాక్టర్ ఆదిత్యను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సమితి సలహాదారు ఎం సుభద్రాదేవి, సహాయకార్యదర్శి డాక్టర్ కాగుపాటి లక్ష్మీకిరణం, పాఠశాల కరస్పాండెంట్ ఎ శ్రీనివాసరావు, లోక్‌సత్తా రాజారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విలీనంపై హర్షం

### సీఎం జగన్‌కు పాలాభిషేకం



కాకినాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని చేసిన ప్రకటనపైఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పులి జర్జిబాబు, సత్యానందం ఆధ్వర్యంలో కాకినాడ డిపో గేరేజ్ గేటు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,పూల జల్లులు కురిపించారు.అనంతరం జార్జిబాబు మాట్లాడుతూఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయడానికి ముందు కొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు తాము తమ కుటుంబ సభ్యులు రుణపడి ఉంటామని సీఎం ప్రకటన ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఆర్టీసీ అభివృద్ధికి కార్మికులంతా శక్తి వంచన లేకుంటా కృషి చేసి సీఎంకు అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిపో కన్వీనర్ ఆర్. ఇందేష్, గ్యారేజీ కార్యదర్శివై.శ్రీను తదితర కార్మికులు పాల్గొన్నారు.

## రక్తదానం అలవరచుకోవాలి



కాకినాడ : రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని జెఎన్‌టియుకె ప్రొ.డా.పరమహంస అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవంసందర్భంగా పీఆర్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.ధనకృష్ణారావు..ఎన్ఎస్ వాలంటీర్‌ల ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంఆనికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవ్యక్తి ప్రతి మూడునెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చాన్నారు.గౌరవ అతిధిగా విచ్చేసినమానికి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ శాఖాహారం,మంచి ఆహారపు అలవాట్లు ద్వారా ఆరోగ్య ఏవిధంగా కాపాడుకోవచ్చునో వివరించారు.ఒక వ్యక్తి రక్తదానం చేయడంవలన 4గురికి సహాయపడవచ్చునన్నారు. రక్తదానం వలన కొత్త రక్తం తమ శరీరంలో వస్తుందన్నారు.రక్తదానంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుకు రావాలని సూచించారు.ప్రిన్సిపాల్ ధనకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థి దవనుంచే సేవాభావం అలవరచుకోవాలన్నారు.రక్తదానం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు ఉపయోగపడతామన్నారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులుకె.నిరంజన్ కుమార్,పివివి.శివ ప్రసాద్‌లు పర్యావేక్షించారు.

# ఇక బడిబాట...అందరినోట

## : జిల్లా కల్టెర్ హరిజవహర్‌లాల్



విజయనగరం: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా రూపొందించి, నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యారంగంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో శుక్రవారం రాజన్నబడి బాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నాణ్యతతో కూడిన విద్యను అన్ని ప్రభుత్వ స్కూళ్ల, ప్రేవేటు విద్యా సంస్థల్లో అందించే దిశగా చర్యలు చేపట్టేందుకు ఒక కార్యరరణతో ముందుకు వెళ్ళాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ప్రోత్సహించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పదవతరగతి, ఇంటర్ పరీక్షల్లో జిల్లాను ప్రధమ స్థానంలో నిలిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. అన్ని స్కూళ్ళల్లో గ్రంధాలయం, ఆటస్థలం, ప్రయో గశాల తప్పనిసరిగా ఉండాల న్నారు. అప్పుడే వారు భౌతికంగా, మానసికంగా ధృడంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. చిన్నతనం నుంచి మానవవిలువలు తెలపాలని అన్నారు. ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకు రాజన్నబడి బాట అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. సామూహిక అక్షరాభ్యాసాలు, ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారాలు ఉంటాయన్నారు. పిల్లలు ఎక్కువ సంపాదించాలని ఆశించవద్దని మంచి మార్గాన నడవాలని ఆదర్శవంతంగా ఉండాలని కోరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 200 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయించారు. టెన్త్ విద్యార్థులకు 10 కి 10 సాధించిన వారికి పుస్తకాలు, డిక్షనరీలు పంపిణీ చేశారు. పిలల్లలతో అక్షరాలు దిద్దించేరు. బడిబాట పోష్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి, సర్వశిక్ష అభియాన్ పి.ఓ కృష్ణమూర్తి నాయుడు, ఆర్డీఓ సాల్మన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి గురువులు...చక్కటి స్పందన



విజయనగరం: చిట్టి గురువులు కార్యక్రమం మొదటిగా జిల్లాలో ద్వారపూడి , ముగడ గ్రామాల్లో ప్రారం భించి విద్యార్థినీ, విద్యార్థులతో నిరక్షరా స్యులైన వారి తల్లిదండ్రులను చదువు నేర్పించే కార్యక్రమానకి గుర్తింపు వచ్చిందని .జిల్లా కలెక్టర్ హరిజవహ ర్‌లాల్ అన్నారు. కలక్టరేట్‌లో చిట్టి గురువులు డాక్యుమెంటరీని ఆయన ఆవిష్కరించారు. జాతీయస్థాయి గుర్తింపు తీసుకొచ్చిన ఈ కార్యక్రమం ద్వారా 52వేల మంది పరీక్షలకు హాజరుకాగా 32 వేల మంది ఉత&ఈర్ణులైయ్యారని తెలిపారు. వీరి ద్వారా నిరక్షరాశ్యులైన పిల్లల తల్లిదండ్రులకు చదువు నేర్పించే కార్యక్రమం చేపట్టామన్నారు. నిత్యావసర వస్తువులు కొనుగోలు, ఆర్థికపర లావాదేవీల్లో మోసాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తెలుసుకోవడానికి అవగాహన కలుగుతున్నాదని అన్నారు. పిల్లలు తమ చదువులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వెళ్ళి చదువురాని తల్లిదండ్రులకు చదువు చెప్పాలని ఈ కార్యక్రమం వయోజన విద్య ద్వారా జరుగుతున్నాదని అన్నారు. డాక్యుమెంటరీద్వారా దీనిపై విస్త్రత ప్రచారం జరుగుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పి.ఓ డాక్టర్ లక్ష్మీష, పార్వతీపురం సబ్‌కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఇఓ జి.నాగమణి, వయోజ నవిద్య ఉప సంచాలకులు సుగుణాకర్‌రావు, డాక్యుమెంటరీ ఫిల్మ్యయూనిక్ క్రియేటర్ యజమాని టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ మండళ్ళకు స్వతంత్రప్రతిపత్తి కావాలి

### లోక్‌సత్తా నేత భీశెట్టి బాబ్జీ



విజయనగరం: రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి రావాలంటే ప్రాంతీయ అభివృద్ధి మండలి అవపరమని అయితే వాటికి స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాశామని తెలిపారు. రాష్ట్రంలో అధికారం, పరిపాలనా, వికేంద్రీకరణ జరగాలంటే ప్రాంతీయ మండలి అవసరం ఎంతైనా ఉందన్నారు. అయితే వాటికి నిధులు, నియామకాలు , బదలాయింపు తదితర అంశాలు కూడా వెంటనే జరగాలని తెలిపారు. గతంలో ఈ మండళ్ళు ఏర్పాటు చేశారని కానీ, అర్ధాంతరంగా ఆగిపోయాయని గుర్తుచేశారు. కాయలసీమ ప్రాంతలో కోట్లు ఖర్చు చేఉస్తున్న జవాబుదారీతనం లేకపోవడంతో ఎటువంటి ప్రజాప్రయోజం చేకూరటం లేదని తెలిపారు.

సుపరిపాలన చేపట్టడం అంటే వీటిని ఆచరణలో పెట్టడం అని ఆయన పరోక్షంగా ముఖ్యమంత్రిని హెచ్చరించారు. అయితే వీటిని రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు.

## రక్షణ కల్పించాలని ఏఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట

నర్సీపట్నం : తమ వివాహం తమ ఇరువురి పెద్దలకు ఇష్టం లేదని, వారితో తమకు ఆపాయం ఉందని కావున తమకు రక్షణ కల్పించాలని వివాహం చేసుకున్న నూతన ప్రేమ జంట శుక్రవారం నర్సీపట్నం ఏఎస్పీని ఆశ్రయించారు.

గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామానికి చెందిన వంటాకుల అప్పలనాయుడు(లేటు), వంటాకుల అమ్మాజికి కుమార్తె అయిన వంటాకుల రాజ్యలక్ష్మి(23), అదే మండలానికి చెందిన లింగంపేట గ్రామానికి చెందిన నెల్లూరి అజయ్(22) గత ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం రాజ్యలక్ష్మి ఇంట్లో తెలిసి రాజ్యలక్ష్మిని కొట్టి అజయ్‌ను మర్చిపోవాలని చెప్పారు. దీంతో గురువారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి శుక్రవారం ఉదయం 12.30 గంటలకు అన్నవరం దేవస్థానంలో ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్నామని, అయితే మా ఇరువురి తల్లిదండ్రులకు ఈ వివాహం ఇష్టం లేదని, కావున తమకు రక్షణ కల్పించాలని ఏఎస్పీని కలిసి విజ్ఞప్తి చేశారు.

## జెడ్ పి హెచ్ స్కూల్ విద్యార్థులకు ప్రవాసాంధ్రులు వస్తువులు వితరణ



అన్నవరం...... తూ.గో.జిల్లా దుర్గాడ గ్రామానికి చెందిన పెనుగొండ. లోవరాజు అమెరికాలోని తన మిత్రులతో కలసి ఒక ట్రస్ట్ గా ఏర్పడి అన్నవరం మరియు పరిసర ప్రాంతాలలోని పాఠశాలలో చదువుచున్న తల్లిదండ్రులు లేని పిల్లలకు అదేవిధంగా తల్లి లేదా తండ్రి లేని పిల్లలకు జూన్ 12వ తేదీన ఫెస్టివల్ గిఫ్ట్ పేరున బ్యాగ్ లు,నోటు పుస్తకములు,పెన్నులు, ఫ్యాడ్ లు అదేవిధంగా పాఠశాలకు కంచాలు,స్పోర్ట్స్ డ్రస్ లు,వాలీబాల్ తదితర పరికరములను అందజేశారు.అందులో భాగంగా అన్నవరం జిల్లా పరిషత్ పాఠశాలను ముదిగొండ.వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ వారు దత్తత తీసుకొని పైన పేర్కొన్న విధంగా వస్తువులను అన్నింటినీ పిల్లలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాష్టారు నిర్మల,రవి మాష్టాఇ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని ట్రస్టీ వారు ఇచ్చిన వస్తువులను విద్యార్థిని,విద్యార్థులకు అందజేశారు.

## రక్తదాత అంటే ప్రాణదాత...



విజయనగరం: ప్రతిఒక్కరు రక్తం దానం చేసేందుకు ముందుకు రావాలని , రక్తం ఆవశ్యకతపై అందరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్.వి.ఎన్ లేక్ ప్యాలెస్లఓ ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ప్రమాదంలో గాయపడిన వారికి గర్భిణీలకు, రక్తహీనత ఉన్నవారికి , అనారోగ్యంతో ఉన్నవారికి రక్తం ఎంతగా ఉపయోగపడుతుందో అందరికి తెలు8సని, రక్తదానం చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని హితవు తెలిపారు. రక్తం దానం చేయడం వల్ల నష్టం ఉండదని, నిరంతరం మనిషిలో రక్తం ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు. మనిషిని మనిషి కాపాడే అవకాశం ఒక్క రక్తదానంకే ఉందని, ఆ అవకాశం విడువరాదని తెలిపారు. పరోపకారార్థం మిదం శరీరం అనే ఆర్యోక్తి అవపోసనపట్టి సాటి మనిషిని రక్షించడానికి రక్తదాతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంఅండ్ హెచ్ఓ , రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి కె.ఆర్.డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న ఆడారి వెంకటరమేష్‌కు గౌరవ డాక్టరేటు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.మాలాద్రి తెలిపారు. హరిత సంశ్లేషణ ద్వారా సిల్వర్, జింక్ ఆక్సైడ్, మాగ్నలైట్ నానో కణాల తయారీ, వాటి అనువర్తనాలైన ఆక్సీకణ నిరోధకము, కాలుష్య నివారిణి, సూక్ష్మజీవ నాశకము అనే అంశంపై పరిశోధన చేసినట్లు చెప్పారు. ఈ పరిశోధనకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయ పిహెచ్‌డి ప్రధానం చేసిందన్నారు. వర్సిటీ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.బసవయ్య ఆధ్వర్యంలో రమేష్ పరిశోధనా పత్రం సమర్పించారన్నారు. ఇటీవల ఆంధ్రా యూనివర్శిటీ ఉపకులపతి, జి.నాగేశ్వరరావు చేతుల మీదుగా రమేష్ గౌరవ డాక్టరేట్ పొందటం అభినందనీయమన్నారు. రమేష్‌ను కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## 28న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



రావికమతం : ఈ నెల 28వ తేదీన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ 9వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించనున్నట్లు కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. శుక్రవారం దీనికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను, కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 28 సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రఖ్యాత నటుడు, కవి, శివతత్వవేత్త తనికెళ్ల భరణి వారిచే శివతత్వగీతాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 'ఆటకదరా శివా' అంటూ 'నాలోన శివుడు గలడు' అంటూ గంగావతరణాన్ని తనయత్వంతో ఆలపించే తనికెళ్ల భరణితో గాన లహరిలో మనమంతా పునీతులవడానికి తరలిరావాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేరిన అంగన్వాడీ చిన్నారులు



నర్సీపట్నం : రాజన్న బడిబాటలో భాగంగా వేములపూడి అంగన్వాడీ కేంద్రంలో అర్హులైన పిల్లలను ఎంఇఒ సాయిశైలజ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో మౌలిక సదుపాయాలతో విద్యాబోధన జరుగుతుందన్నారు. కావున అందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



అనకాపల్లి .... రక్తధానంతో మరెందరికో ప్రాణదానాన్ని చేసిన వారిమి అవుతామని, యువత మెలుకో స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు జాజుల రమేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తధాన దినోత్సవం పురస్కరించుకుని స్ధానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తధాన నిధి కేంద్రంలో సుమారు 30 మంది యువకులు స్వచ్ఛంధంగా రక్తధాన శిభిరం లో పాల్గొని రక్త ధానం చేసారు. ఆసుపత్రి సూపరిడెంట్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఏటా లక్షలాది మంది ఏదో కారణంగా అనారోగ్యం, ప్రమాదాల కారణంగా, ఆసుపత్రులలో సరిపడినన్ని రక్తధాన నిలువలు లేక, రక్తధానం చేయడానికి ఎవరూ ముందుకు రాక ఎంతోమంది అకాలంగా మృతి చెందుతున్నారని ఆయన అన్నారు. అయితే స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహంతో అనేక మంది యువతీ, యువకులు రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని వారందరికి అభినందనీయమని అన్నారు. రక్తధానం చేయడం వలన, ఆరోగ్యంగా ఉండడంతో పాటు మనం చేసే రక్తధానం వలన మరోక ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారమవుతామని, ఆయన ఆనందం వ్యక్తం చేసారు. నేటి యువతలు మంచి మార్గంలో పయనిస్తూ స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక పలు సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వస్తున్న యువకులు అందరుకూ పేరు పేరునా దన్యవాదాలు తెలిపారు.

రక్తధానంలో పాల్గొన్న యువకులందరికి ప్రోత్సాహక పత్రాలను అందజేస్తూ సంస్థ అధ్యక్షులు జాజుల రమేష్‌ను అభినందిస్తూ మరిన్ని రక్తధాన శిభిరాలు నిర్వహించాలని అందుకు ఎన్టీఆర్ ఆసుపత్రి తరపున సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఫణి, రాయవరపు జోగిరాజు, చొచ్చుపట్ల శ్రీను, కోన ఉమ, వంకరరాజు, నీటిపల్లి దివాకర్, ఆడారి నాగేష్, గణేష్ కోటపాడు శివ, తగరంపూడి హేమంత్, ఈతలపాక శివ, సముద్రాలు, ఆసుపత్రి రక్తనిధి కేంద్ర నిర్వాహకులు, ఊరితి సాయికిరణ్, పురుషోత్తమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం రాత్రి సమయంలో విద్యుత్ కోతతో విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించిన ప్రజలు

## పిర్యాదులు చేసిన పట్టించడం లేదని కార్యలయం ఆవరణలో అందోళన పరిస్థితిని సమీక్షించిన కంచరపాలెం పోలీసులు



కంచరపాలెం: నిత్యం రాత్రి సమయంలో విద్యుత్ కోతతో విసుగు చెందిన మర్రిపాలెం , హుస్సేన్ నగర్ ,బాపుజీ నగర్ ప్రాంత ప్రజలు ఒక్కరిగా అందరు ఏకమై బిర్లా కూడలి వద్ద నున్న మర్రిపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించారు . పగటి పూట మెంటినెన్స్ పేరిట విద్యుత్ కోత విధిస్తున్నారని మండిపడ్డారు . రాత్రి సమయాల్లో లోడు అధికమౌతుందని అందుకే ఆయా కోలనీల్లో ట్రాన్సఫర్లు మొరాయిస్తున్నాయని అదికారులు సాకులు చెప్తున్నారని విమర్శించారు. ట్రాన్సఫర్లు మొరాయిస్తే వాటి స్థానంలో కోత ట్రాన్సఫర్లు ఎందుకు అమర్చడం లేదని ప్రశ్నించారు. కొత్తగా నిర్మిస్తున్న గ్రూప్ హౌస్ లకు ట్రాన్సఫర్లు వెయ్యకుండా విద్యుత్ అదికారులు కోలనీలకు అనుసంధానమైన ట్రాన్సఫర్లు నుండి వారికి విద్యుత్ కనెక్షన్ వెయడం వలన కొలనీల్లో వున్న ప్రధాన ట్రాన్సఫర్లు పై అధిక లోడు పడి రాత్రి సమయంలా కొలనీల్లో వున్న కరెంట్ తీగలు తెగిపడుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైన అదికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని లేనిపక్షంలో కార్యలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం చెపడతామని హెచ్చరించారు. ఈ హటాత్ పరిణామంలోనుండి తెరుకున్న సబ్ స్టేషన్ సిబ్బంది కంచరపాలెం పోలీసు లకు సమచారమందించారు. ఘటన స్థలానికి చేరుకున్న కంచరపాలెం పోలీసు వారికి సముదాయించి అక్కడినుండి పంపించివేశారు.

# ఎరక్కపోయి ఇరుక్కుపోయా



అనకాపల్లి: ఈ చిత్రంలో కనిపిస్తున్న శునకం తలకాయ చూడండి.. వాటర్ క్యాన్ పెట్టుకునే దిగువ భాగం ఆక ృతిలో ఇరుక్కుపోయింది.. వేసవి తాపానికి తాళలేక నీటి కోసం తిరిగిన ఆ శునకం రోడ్డు పక్కన ఉన్న ఆ డబ్బాలోని గుక్కెడు నీళ్ల కోసం ఆశపడి తలదూర్చింది.. కానీ అనుకోకుండా తల అందులో ఇరుక్కుపోయింది.. దాహం మాట పక్కన పెడితే గాలి ఆడక అది పడిన ఇబ్బందులు అనేకం..
ఎంతో మంది సాయం చేయడానికి ప్రయత్నించినా దాని చిరాకుకు భయపడి ధైర్యం చేయలేదు.. మొత్తానికి ఈ శునకం ఇలా ఎరక్కపోయి ఇరుక్కు పోయింది

# టీడీపీ ఆఫీసులో జగన్ ఫోటో పెట్టుకోవాలి..

## మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి



అనకాపల్లి: చంద్రబాబు లాగే సీఎం వై ఎస్ జగన్మోహన్రెడ్డి గారు కూడా ఫిరాయింపులను ప్రోత్సహిస్తే చంద్రబాబుకు ఒక్క ఎమ్మెల్యే కూడా మిగలడని, కావున ఎన్టీఆర్ భవన్ లో జగన్ ఫోటో పెట్టుకొని పార్టీ నడపాలని మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు గారు చెప్పారు. శుక్రవారం అనకాపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే హక్కు చంద్రబాబుకు లేదన్నారు. ఫిరాయింపులపై జగన్ తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శం అన్నారు. జగన్ నిర్ణయాన్ని దేశంలోని అన్ని చట్ట సభల్లోనూ అమలు చేయాలన్నారు. పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించిన జగన్ విధానం వలన చంద్రబాబుకు 23 ఎమ్మెల్యే లు అయినా మిగిలారన్నారు. ఘోరమైన ఓటమి చవిచూసిన చంద్రబాబు ఇప్పటికయినా నీతులు చెప్పడం మానుకొని ప్రతిపక్ష నాయకునిగా హుందాగా మాట్లాడితే మంచిదని దాడి అన్నారు.

# రివ్యూ: గేమ్ ఓవర్



హిందీలో వరుస విజయాలతో దూసుకెళుతోంది తాప్సి. నటనకి ప్రాధాన్యమున్న చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చుకున్నారు. అయితే ఆమె హిందీలో ఎంత బిజీగా ఉన్నా దక్షిణాదిని మాత్రం మరిచిపోలేదు. ముఖ్యంగా తెలుగులో క్రమం తప్పకుండా ఏడాదికో సినిమా చేస్తున్నారు. ఆమె ఇక్కడ వాణిజ్య ప్రధానమైన చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నా... వాటికి భిన్నంగా ప్రస్తుతం కథాబలమున్న చిత్రాలే చేస్తున్నారు. ఆమె నటించిన 'గేమ్ ఓవర్' చిత్రం ఈ కోవకు చెందినదే. తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి తాప్సి 'గేమ్ ఓవర్' ఎలా ఉందో తెలుసుకుందాం.

కథేంటంటే: స్వప్న (తాప్సి) ఒక వీడియో గేమ్ డిజైనర్. ఆమెకి గేమ్స్ ఆడటమన్నా ఇష్టమే. అనుకోకుండా ఆమె జీవితంలో ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. అప్పట్నుంచి చీకటంటే భయపడుతుంటుంది. తల్లిదండ్రులకి దూరంగా, పని మనిషి కళమ్మ (వినోదిని వైద్యనాథన్)తో కలిసి ఒక ఇంట్లో నివసిస్తుంటుంది. స్వప్న తన చేతికి ఒక పచ్చబొట్టు వేయించుకుంటుంది. ఆ పచ్చబొట్టు రంగులో అమ ృత (సంచిత నటరాజన్) అస్తికలు కూడా కలుస్తాయి. ఆ పచ్చబొట్టు స్వప్నపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది? ఇంతకీ అమ ృత ఎవరు? ఆమె ఎలా చనిపోయింది? అమ ృత తరహాలోనే స్వప్నకి కొన్ని సంఘటనలు ఎదురైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కొంది? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే: ఇదొక విభిన్నమైన థ్రిల్లర్ సినిమా. బిగితో కూడిన కథనంతో తీర్చిదిద్దాడు దర్శకుడు. నిడివి వంద నిమిషాలే. కానీ ఒక ఆత్మ కథతో పాటు... సీరియల్ కిల్లర్స్ నేపథ్యాన్ని, మానసిక పరమైన సంఘటనల్ని ఇందులో స్ప ృశించిన విధానం ఆకట్టుకుంటుంది. కథ మొదలవగానే ప్రేక్షకుడిని స్వప్న ప్రపంచంలోకి తీసుకెళతాడు దర్శకుడు. ఆ క్రమంలో కొన్ని సన్నివేశాలు సాగదీతగా అనిపించినా... ఆ తర్వాత కథనం కట్టిపడేస్తుంది. తర్వాత ఏం జరుగుతుందనే ఉత్సుకతని రేకెత్తిస్తుంది. క్రైమ్ థ్రిల్లర్ కథల్లో మలుపుల వెనక సంఘటనలు చివరి వరకుగానీ రివీల్ కావు. కానీ ఈ సినిమాలో కీలకమైన మలుపుల వెనక సంఘటనల్ని ముందుగానే బయటపెట్టాడు దర్శకుడు. అయినా చివరివరకు ఉత్కంఠని రేకెత్తిస్తూ సన్నివేశాల్ని తీర్చిదిద్దారు. అందుకు కారణం కథలో ఉన్న లేయర్లే. వీడియో గేమ్ డిజైనింగ్ నేపథ్యంతో కూడిన ఈ కథని అదే తరహాలో, ఒక ఆటలో ఉన్న ఆసక్తికి, ఉత్కంఠకి తగ్గట్టుగానే సన్నివేశాల్ని తీర్చిదిద్దాడు దర్శకుడు. ఇలాంటి సినిమాలు లాజిక్‌లకి అతీతంగా సాగుతుంటాయి. థ్రిల్లర్ కథలు చెప్పేటప్పుడు దర్శకులు ఎలాంటి స్వేచ్ఛని తీసుకుంటారో, అదే రకమైన స్వేచ్ఛని తీసుకుని సన్నివేశాల్ని తీర్చిదిద్దాడు దర్శకుడు. దాంతో అమ ృతని చంపిన సైకో కిల్లర్లే స్వప్నని దగ్గరికి ఎలా వచ్చారనే ప్రశ్న మొదలుకొని.. కథానాయికకి ముందుగానే కలలు వచ్చే తీరు, కరడుగట్టిన సైకో కిల్లర్లు ఒక వీల్‌ఛైర్‌లో కూర్చున్న అమ్మాయి చేతిలో మరణించే వైనం వాస్తవానికి దూరంగా అనిపిస్తాయి. కానీ వాటిని సైతం నమ్మేలా చేయడంలో దర్శకుడు విజయవంతమయ్యాడు. అసలు ఆ సైకో కిల్లర్లు ఎవరు? ఎందుకు చంపుతున్నాడనే విషయాన్ని కూడా ఇందులో ప్రస్తావించలేదు. దాంతో కథ అసంపూర్ణంగా అనిపిస్తుంది. థ్రిల్లర్ సినిమాలు ఇష్టపడే ప్రేక్షకులకి అమితంగా నచ్చుతుందీ చిత్రం. తాప్సిని కమర్షియల్ పాత్రల్లోనే ఊహించుకుంటూ సినిమాకి వెళితే మాత్రం నిరాశ తప్పదు.

ఎవరెలా చేశారంటే: తాప్సి నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సినిమా అంతా ఆమె చుట్టూనే సాగుతుంటుంది. చక్కటి హావభావాలు పలికిస్తూ పాత్రలో సహజంగా ఒదిగిపోయింది. నటనలో తాప్సి పరిణతిని చాటి చెప్పే చిత్రమిది. ఇందులో పరిమితమైన పాత్రలే కనిపిస్తాయి. పని మనిషి పాత్రలో వినోదిని వైద్యనాథన్ చక్కటి అభినయం ప్రదర్శించారు. అమ ృత అనే అమ్మాయిగా సంచిత కనిపించేది కొన్ని సన్నివేశాల్లోనే అయినా.. ఆమె కూడా ఆకట్టుకుంటుంది. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. అశ్విన్, కావ్య రామ్‌కుమార్‌లు కలిసి కథ, కథనాల్ని రాసుకున్న విధానం మెప్పిస్తుంది.

# చిత్రభాను

# రివ్యూ: వజ్రకవచధర గోవింద




కమెడియన్‌గా తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సప్తగిరి. తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. కమెడియన్స్ కథానాయకులుగా మారుతున్న నేటి కాలంలో సప్తగిరి కూడా ఇటువైపు అడుగులు వేశారు. ఇందులో భాగంగానే సప్తగిరి ఎక్స్‌ప్రెస్, సప్తగిరి ఎల్‌ఎల్‌బీ చిత్రాలతో మెప్పించారు. ఇప్పుడు మరోసారి కథానాయకుడిగా వజ్ర కవచధర గోవింద అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు? నిధి వేట నేపథ్యంలో సాగిన ఈ చిత్రం ఎలా ఉంది? హీరోగా సప్తగిరి మరోసారి అలరించాడా?

గోవింద్(సప్తగిరి) అల్లరి దొంగ. రూ.10కోట్లు సంపాదించడమే తన కల. ఆ డబ్బుతో తన ఊళ్లో ఉన్న క్యాన్సర్ బాధితులకు చికిత్స అందించాలని అనుకుంటాడు. డబ్బు కోసం ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో అనుకోకుండా ఓ వజ్రాలతో గ్యాంగ్ పరిచయం అవుతుంది. వారితో కలిసి నిధుల వేటకు బయలుదేరతాడు. అందరూ ఒక పురాత ఆలయానికి చేరుకుంటారు. ఆ ఆలయ సొరంగంలో వాళ్లకొక వజ్రం దొరుకుతుంది. దాని ఖరీదు దాదాపు రూ.150కోట్లు. దాన్ని అమ్మేసి, అందరూ పంచుకుందామని ఒప్పందం చేసుకుంటారు. ఈ క్రమంలో గోవింద్ ఆ వజ్రాన్ని పట్టుకుని తన ఇంటికి వెళ్లిపోతాడు. మిగిలినవాళ్లు రూ. 200కోట్లు బేరం మాట్లాడుకొని గోవింద్ ఊరికి వెళ్తారు. తీరా అక్కడకు వెళ్లిన తర్వాత ఆ వజ్రమూ తెలియదు.. మీరూ తెలియదు అని ఎదురు తిరుగుతాడు గోవింద్. అసలు గోవింద్ ఎందుకు అలా అబద్ధం ఆడాడు? వజ్రం కథ ఏమైంది? చివరకు దాన్ని ఎలా సంపాదించారు? ఆ ఊరి సమస్యను ఎలా తీర్చారన్నదే చిత్ర కథ!



ఎలా ఉందంటే: సప్తగిరి కమెడియన్‌గా చాలా పాపులర్. తననప్పే కథలను ఎంచుకుని అప్పుడప్పుడు హీరోగా కూడా మారుతున్నాడు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, సప్తగిరి ఎల్‌ఎల్‌బి సినిమాల్లో తనదైన శైలిలో నవ్వించాడు. మళ్లీ అలాంటి ఓ వినోదాత్మక కథను ఎంచుకున్నాడు. ఈ కథలో అన్ని అంశాలు ఉన్నాయి. అయితే, ప్రథమార్ధంలో వినోదం కంటే, సెంటిమెంట్ పాళ్లకే ఎక్కువ అవకాశం ఇచ్చాడు దర్శకుడు. ఆ ఊరి తాలూకు కథ.. క్యాన్సర్ బాధితుల సమస్యలు.. ఎమ్మెల్యే చేసిన మోసం.. ఇలా చాలా సన్నివేశాలు బరువుగా సాగుతాయి. వాటి మధ్య సప్తగిరి చేసే అల్లరి.. దొంగ స్వామిగా పంచిన వినోదం.. నిధుల కోసం చేసే అన్వేషణ సరదాగా సాగిపోతాయి. నిధుల అన్వేషణ నేపథ్యంలో చాలా సినిమాలు వచ్చాయి. ఆ రకంగా చూస్తే, ఈ కథలో కొత్త పాయింట్ ఉండదు. కానీ, వజ్రాన్ని ఎక్కడ పెట్టాడో మర్చిపోవడం.. అన్నది కాస్త కొత్తగా అనిపిస్తుంది. సంపాదించిన వజ్రాన్ని పోగొట్టుకుని, మళ్లీ తిరిగి ఎలా దక్కించుకున్నాడనేది ద్వితీయార్ధంలో చూపించారు.

అక్కడక్కడా సెంటిమెంట్‌లోతు ఎక్కువైనా ప్రథమార్ధంలో కథ సాఫీగా సాగిపోతుంది. సెకాండాఫ్‌లో ఏం చేయాలో మాత్రం దర్శకుడికి పాలుపోలేదు. సప్తగిరికి మతి పోయిందని చెప్పి, మళ్లీ గతం గుర్తుకు తెచ్చేలా చేసే ప్రయత్నం అంతగా ఆకట్టుకోదు. పైగా ఆయా సన్నివేశాలు



సుదీర్ఘంగా సాగుతాయి. హిప్నాటిజం నేపథ్యంలో సాగే సన్నివేశంలో బూతులు, ద్వంద్వార్థాలు ఎక్కువగా దొర్లుతాయి. పతాక సన్నివేశాలు కూడా సాధారణంగా ఉంటాయి. ఎమ్మెల్యే అర్చనలో వచ్చిన మార్పు కూడా కృతంగా అనిపిస్తుంది. వజ్రానికి సంబంధించిన ట్విస్టు అంతగా అతికినట్లు అనిపించదు. ఆ వజ్రాన్ని ముందుగా రాయిగా చూపించి, ఆ తర్వాత దానిపై నీలం రంగు కోటింగ్ వేసినట్లు అనిపిస్తుంది. అది ఒక్కో సమయంలో ఒక్కో రంగులో కనిపిస్తుంది.

ఎవరెలా చేశారంటే: సప్తగిరిలో మంచి కమెడియన్ ఉన్న విషయం అందరికీ తెలిసిందే. వినోదాత్మక సన్నివేశాలు అతని నటన ఇదివరకు చిత్రాల్లో మాదిరిగానే ఉంది. మంచి ఎనర్జిటిక్‌గా చేశాడు. సప్తగిరి సినిమాలన్నీ సరదాగా సాగిపోవాలి. అయితే, ఎమోషన్ డ్రామా ఎక్కువగా ఉంటే ఇబ్బందికరంగా ఉంటుందని చెప్పడానికి ఈ సినిమా ఒక ఉదాహరణ. కథానాయిక పాత్రకు అంతగా ప్రాధాన్యం లేదు. ఎమ్మెల్యేగా అర్చన కనిపించింది రెండు, మూడు సన్నివేశాల్లోనే. బంగారప్ప పాత్రలో కనిపించిన నటుడు డైలాగ్‌లు తక్కువ.. అరుపులు అరుపులు ఎక్కువయ్యాయి. జబర్దస్త్ గ్యాంగ్‌ను ఈ సినిమాలో దించేశారు. వాళ్లు తమ పరిధి మేరకు నటించే ప్రయత్నం చేశారు.

సాంకేతికంగా... చిన్న సినిమా అయినా, నాణ్యత పరంగా ఎక్కడా రాజీ పడలేదు. పాటలు ఎక్కువైపోయినట్లు అనిపిస్తుంది. అక్కడక్కడా కొన్ని డైలాగ్‌లు నవ్విస్తాయి. అయితే, వాటిలోనూ ద్వందర్థాలు పంటికింద రాయిలా తగులుతాయి. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగే కథ ఇది. అయితే, ఆ కథను సగంలోనే వదిలేశాడు దర్శకుడు. దేవాలయం కింద దాగి ఉన్న అపురూపమైన నిధి ఏమైందన్న విషయాన్ని చివరి వరకూ చెప్పలేదు. అది ఈ కథలో లోపంగా కనిపిస్తుంది.

## 35వ వార్డులో రాజన్న బడిబాట



విశాఖ సిటీః విశాఖ ఉత్తర నియోజకవర్గం 35వ వార్డు శాంతినగర్ GVMC స్కూల్‌లో రాజన్న బడి బాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేనాపతి అప్పారావు, డి.నరసింగరావు, బి.గోవింద్, కె.చిన్నా, రాఘవులు, స్వామినాయుడు, దేవా, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

కాఠిన్యం వెనుక
## వెల్లివిరిసిన మానవత్వం
**ఆటో డ్రైవర్ కుమారుడ్ని ఆదుకున్న డిఎస్పీ**



అనకాపల్లిః అనకాపల్లి డిఎస్పీ ప్రసాదరావు తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న డిఎస్పీ మరో ఉదారతను శుక్రవారం చాటుకున్నారు. అనకాపల్లి మండలం రేబాక గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుమారుడి వైద్యానికి తన సొంత డబ్బును అందించి, ఆర్థికంగా సహకారం అందించారు. ఆటో డ్రైవర్ కుమారులు దనుష్ష (9) రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. కుటుంబ సభ్యులు ఇప్పటికే చాలా డబ్బ ఖర్చుపెట్టారు. అయినా ఆరోగ్యం కుదుటు పడలేదు. విశాఖలో ఓమిని ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న డిఎస్పీ స్పందించారు. తనవంతు సహాయంగా ఆసుపత్రికి వెళ్లి 30 వేల రూపాయలను అందజేసారు. డిఎస్పీ ప్రసాదరావు చేసిన సహకారం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతుంది.



ఎనిమిది సంవత్సరాల వయస్సులో పూజ్య శ్రీ స్వామివారి సన్నిధిలో ఉపనయనం అయిన బాలస్వామి

## పుల్వామాలో ఉగ్రవాదుల హతం



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని పుల్వామా జిల్లా అవంతిపొరలో భద్రతా బలగాలు.. ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చాయి. ఆ ప్రాంతంలో భద్రతా సిబ్బంది పలు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదులు ఉన్నారని విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు అవంతి పొరలోని బందినా ప్రాంతంలో శుక్రవారం పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా నిర్బంధ తనిఖీలు నిర్వహించాయి. ఈ నేపథ్యంలో వారిపై ఉగ్రవాదులు కాల్పులు జరపడానికి ప్రయత్నించారు. దీంతో భద్రతా బలగాలు ఎన్‌కౌంటర్ చేశాయి. ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. వారు ఏ ఉగ్ర సంస్థకు చెందిన వారన్న విషయం ఇప్పటి వరకు తెలియరాలేదు అని జమ్ముకశ్మీర్ పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు.

ఉగ్రవాదులను హతమార్చి అనంతరం ఆ ప్రాంత నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రి వంటి పలు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాం అని పోలీసులు చెప్పారు. కాగా, ఇటీవలే పుల్వామాలోని ఓ గ్రామంలో ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం అందుకున్న భద్రతా బలగాలు సోదాలు నిర్వహించి నలుగురు ఉగ్రవాదులను హతమార్చిన విషయం తెలిసిందే. జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులను ఏరివేయడంలో భాగంగా భద్రతా బలగాలు నిర్బంధ తనిఖీలు చేపడుతున్నాయి.

కోడికత్తి కేసు నిందితుడి
## బెయిల్‌పై పిటిషన్




విశాఖ సిటీ: ఏపీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై కోడికత్తితో దాడి చేసిన నిందితుడు శ్రీనివాస్‌కు బెయిల్ రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ కేసులో నిందితుడు శ్రీనివాస్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఎన్ఐఏ అధికారులు శుక్రవారం పిటిషన్ వేశారు. విశాఖ విమానాశ్రయంలో జగన్‌పై దాడి నేపథ్యంలో పోలీసులు శ్రీనివాస్‌ను అరెస్టుచేసిన విషయం తెలిసిందే. అయితే, గత నెల 23న అతడికి విజయవాడ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## సమ్మె వెనుక కుట్ర ఉంది
**సొంతవారి నుంచే మమతకు నిరసన సెగ**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో చోటుచేసుకుంటున్న వరుస ఘర్షణలు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తలనొప్పిగా మారాయి. ఓ వైపు భాజపాతో రాజకీయంగా తీవ్ర విబేధాలు నెలకొన్న తరుణంలో జూనియర్ డాక్టర్ల సమ్మె తదనంతర పరిణామాలు ఆమెకు సవాల్‌గా మారాయి. ఎన్ఆర్ఎస్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యులపై జరిగిన దాడిని నిరసిస్తూ సొంత పార్టీకి చెందిన వ్యక్తుల నుంచే నిరసన వ్యక్తం కావడం ఆమెకు మరింత ఇబ్బంది పెట్టే అంశంగా పరిణమించింది. తాజాగా ఆమె మేనల్లుడు అబేశ్ బెనర్జీ కూడా నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడం గమనార్హం. కేపీసీ ఆసుపత్రి వద్ద శుక్రవారం చేపట్టిన నిరసన ప్రదర్శనను స్వయంగా అబేశ్ పర్యవేక్షిస్తుండడం మీడియా కంట్లో పడింది.

మరోవైపు టీఎంసీకి చెందిన కీలక నేత, కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హకీమ్ కూతురు షబ్బా హకీమ్ సైతం మమత తీరుపై విమర్శలు గుప్పించారు. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తని అని చెప్పుకోవడానికి కూడా నాకు సిగ్గుగా ఉంది అని వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల వద్ద పోలీసులను మోహరించాల్సిన పనేంటని ప్రశ్నించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యుల సమ్మె నాలుగో రోజుకు చేరింది. గురువారం మధ్యాహ్నం 2 గంటలకల్లా సమ్మెను విరమించి విధుల్లో చేరాలన్న ముఖ్యమంత్రి హెచ్చరికలను సైతం వారు బేఖాతరు చేశారు. ఆసుపత్రుల వద్ద పోలీసులను నియమించాలని, జూనియర్ వైద్యులపై దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు తిరిగి విధుల్లో చేరేది లేదని తేల్చి చెప్పారు.

కోల్‌కతాలోని ఎన్ఆర్ఎస్ వైద్యకళాశాల, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగి సోమవారం రాత్రి చనిపోవడంతో అతని బంధువులు జరిపిన దాడిలో ఇద్దరు జూనియర్ వైద్యులు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. దాడిని నిరసిస్తూ మంగళవారం నుంచి బెంగాల్‌లో జూనియర్ వైద్యులు సమ్మెకు దిగారు. మమతా బెనర్జీ గురువారం ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిని సందర్శించి మాట్లాడినా ఫలితం లేదు. సమ్మె వెనుక కుట్ర ఉందని.. భాజపా, సీపీఎం వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నాయని మమత ఆరోపిస్తున్నారు.

## వైద్యుల సమ్మె ఖరీదు.. ఈ పసిప్రాణం

దిల్లీ: పశ్చిమబెంగాల్‌లోని ఎన్ఆర్ఎస్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో జూనియర్ వైద్యులపై దాడిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా వైద్యులు చేస్తున్న సమ్మె కారణంగా జరిగిన ఘోరమిది. ఈయన బెంగాల్ వాసి.

రెండు రోజుల క్రితమే అతని భార్య బిడ్డకు జన్మనిచ్చింది. కానీ పసికందు ఆరోగ్య పరిస్థితి బాలేదు. వైద్యుల వద్దకు తీసుకెళితే తాము సమ్మెలో ఉన్నామని, వైద్యం చేయడం కుదరదని చెప్పారు. సమయానికి వైద్యం అందక ముక్కుపచ్చలారని ఆ పసి బిడ్డ చనిపోయింది.

దాంతో ఆ తండ్రి బిడ్డ మృతదేహాన్ని ఎత్తుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఆ సమయంలో బెంగాల్‌కు చెందిన ఓ ఫొటోగ్రాఫర్ ఈ ఫొటోను తీశారు.

వైద్యుల సమ్మె ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఈ ఫొటోనే నిదర్శనం అని పేర్కొంటూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు.

దాంతో నెటిజన్లు వైద్యుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ కామెంట్లు పెడుతున్నారు.

ఎన్ఆర్ఎస్ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న ఓ రోగి సోమవారం రాత్రి చనిపోయాడు.

దీంతో అతని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి సిబ్బందిపై దాడికి దిగారు. ఈ ఘటనలో ఇద్దరు జూనియర్ వైద్యులు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ దాడిని నిరసిస్తూ బెంగాల్‌లోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులతో పాటు కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లోని జూనియర్ వైద్యులు సమ్మెకు దిగారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఫిట్జీ ప్రభంజనం










విశాఖ సిటీః శుక్రవారం ప్రకటించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ 2019 ఫలితాలలో ఫిట్జీ 20 ర్యాంకులలోపు 5 ర్యాంకులు, 100 ర్యాంకులలోపు 30 ర్యాంకులు సాధించింది. ఓపెన్ క్యాటగిరీలో హిమాన్షు గౌరవ్ ఆలిండియా ర్యాంక్-2, అర్చిత్ బుబన ఆలిండియా ర్యాంక్-3 సాధించారు.

ఫిట్జి విద్యార్థిని షబ్నం బాలికలలో ఆలిండియా ర్యాంకు-1, మరియు ఓపెన్ క్యాటగిరీలో ఆలిండియా ర్యాంకు-10ను సాధిఇంచి వివిధ ఫిట్జి విద్యార్థులు సాయిచరణ్, అరుష్ కృష్ణశ్యలు వరుసగా ఆలిండియా 863, 966 ర్యాంకులు పొందారు.

వైజాగ్ ఫిట్జికు చెందిన 99 మంది విద్యార్థులు సీట్లు సాధించి ర్యాంకులు పొందారు. ఫిట్జి సెంటర్ హెడ్ పి. మస్తాన్ రావు ర్యాంకర్లను అభినందించారు.

ఇది విద్యార్థుల, అధ్యాపకుల, తల్లిదండ్రులు సాధించిన విజయానికి చిహ్నమని అన్నారు.

## బాయిలర్ పేలి ముగ్గురి మృతి



బొబ్బిలి: విజయనగరం జిల్లా బొబ్బిలి పారిశ్రామిక వాడలోని బాలాజీ కెమికల్స్ పరిశ్రమలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది.

పరిశ్రమలోని బాయిలర్ పేలడంతో విధుల్లో ఉన్న ముగ్గురు కార్మికులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు బొబ్బిలి మండలం అలజంగికి చెందిన జగదీశ్, బాడంగి మండలం గొల్లాదికి చెందిన సురేశ్, భీమవరం గ్రామానికి చెందిన చింతల గోపాలనాయుడుగా గుర్తించారు. ఏఎస్పీ గౌతం శాలీ ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. క్షతగాత్రులను బొబ్బిలి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరి మంటలు ఆర్పివేశారు.

## ఏపీ రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను జిల్లాల వారీగా ప్రోత్సహిస్తాం
- తెదేపా రాజకీయ ప్రయోజనాలు ఆశించింది
- కేంద్ర రైల్వే, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్




తిరుపతి: ఏపీ పారిశ్రామికాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని.. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర రైల్వే, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో రాష్ట్ర మంత్రి గౌతమ్‌రెడ్డి, పారిశ్రామిక ప్రతినిధులతో పీయూష్ గోయల్ సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. పారిశ్రామిక వేత్తలతో చర్చ ప్రయోజనకరంగా జరిగిందని ఆయన చెప్పారు. కొత్త ప్రభుత్వం ప్రత్యేక హోదాపై వాస్తవ దృక్పథంతో ఉంటుందని భావిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. వైకాపా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.

*గత ఒప్పందాలను అధ్యయనం చేయాలి*

గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఓసారి అధ్యయనం చేసి రాష్ట్ర ప్రయోజనాలకు తగినట్లుగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి పీయూష్ సూచించారు. ఏపీకి ఎంతసాయం చేయాలో అంతా చేశామని.. కొన్ని చోట్ల అడ్డంకులు ఉన్నా పునర్విభజన చట్టంలోని ప్రయోజనాలకు మంచి సాయం చేశామన్నారు. మంచి ప్యాకేజీలను ఇచ్చామని.. చాలా చర్చల అనంతరం గత ప్రభుత్వం ఆ ప్యాకేజీలను అంగీకరించి పొగిడిందని గుర్తు చేశారు. ప్రత్యేక ప్యాకేజీ అంశంలో తెదేపా ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలు ఆశించిందని పీయూష్ గోయల్ విమర్శించారు.

*జిల్లాల వారీగా ప్రోత్సహిస్తాం..*

రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తామని పీయూష్ గోయల్ పేర్కొనడం శుభపరిణామమని రాష్ట్ర మంత్రి గౌతమ్‌రెడ్డి అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను జిల్లాల వారీగా ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రత్యేకహోదా అంశంపై మాట్లాడేందుకు ఇది వేదిక కాదని.. దీనిపై వైకాపా రాజకీయ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని గౌతమ్‌రెడ్డి చెప్పారు.

## 70 మంది డాక్టర్లు రాజీనామా

హైదరాబాద్ : పశ్చిమ బెంగాల్ డాక్టర్ల నిరసనకు మద్దతుగా పలువురు డాక్టర్లు రాజీనామా చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాము విధి నిర్వహణలో కొనసాగలేమని, అందుకే తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నామని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి చెందిన 16 మంది డాక్టర్లు బెంగాల్ ప్రభుత్వానికి లేఖ రాశారు. తమ రాజీనామా లేఖలను ఆరోగ్య శాఖకు సమర్పించారు. రాజీనామా చేసిన డాక్టర్లందరూ ప్రభుత్వానికి రాసిన లేఖపై సంతకాలు చేశారు. వీరితో పాటు నార్త్ బెంగాల్ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి చెందిన 27 మంది డాక్టర్లు కూడా తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. మొత్తంగా బెంగాల్ వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 మంది డాక్టర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి ఆందోళన బాట పట్టారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com